Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 41 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,శుక్రవారం 07-02-2025 పేజీలు : 12 వెల : 2/-

### అమెరికా నుంచి తిరిగివచ్చిన భారతీయుల పరిస్థితి ఏంటి?

# ఇక్కడా సమస్యలు తప్పవా..?

- పాస్‌పోర్టు రద్దు.. బ్లాక్‌లిస్ట్ భయం!
- మెడికల్ స్క్రీనింగ్
- ఇమ్మిగ్రేషన్ ఇంటరాగేషన్



**అమెరికా :** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను వెనక్కి పంపించడం ప్రారంభమైంది. అయితే ఈ డిపోర్టేషన్ ప్రక్రియ ఎలా ఉంటుంది. భారతదేశానికి తిరిగివచ్చిన తర్వాత వాళ్ల పరిస్థితి ఏంటి? వాళ్లకు భారత్లో కూడా సమస్యలు తప్పవా? అయితే వాళ్లు ఇక్కడ ఎలాగోలా హాయిగా బతికేయొచ్చనుకుంటే, అదంత ఈజీ కాదంటున్నారు నిపుణులు. అమెరికాలో ఉన్నన్నాళ్లు ఒక రకం జీవితాన్ని గడిపారు భారతీయ అక్రమ వలసదారులు. అభద్రత, భయంతో కూడిన జీవితాన్ని వెళ్లదీశారు. అయితే జీతాన్ని డాలర్లలో చూసుకోవడానికి, డాలర్ డ్రీమ్స్‌ను సాకారం చేసుకోవడానికి ఆ కష్టాలను భరించారు, సహించారు. అయితే ఇప్పుడు అమెరికన్ చట్టాలను ఉల్లంఘించిన వాళ్లను, వీసా గడువు ముగిసినా అక్కడే ఉంటున్నవాళ్లను భారత్‌కు తిరిగి పంపించే ప్రక్రియను షురూ చేశారు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్. అయితే భారత్‌కు తిరిగి వచ్చాక వాళ్ల పరిస్థితి ఎలా ఉండబోతోంది.

2

### నామినేటెడ్ పోస్టులలో బిసిలకు

# 34 శాతం రిజర్వేషన్

- ఎపి కేబినెట్ నిర్ణయం
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక విధానంలో మార్పులు



**గుంటూరు :** వెలగపూడి నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కేపాసిటీ బిల్డింగ్ 2025కు ఆమోదం తెలపగా.. పట్టాదార్ పాస్ పుస్తకం చట్ట సవరణకు ప్రతిపాదనపై కేబినెట్ లో చర్చ కొనసాగింది. గాజువాక రెవెన్యూ పరిధిలో భూములు, నిర్మాణాల క్రమబద్ధీకరణపై కేబినెట్ ప్రతిపాదన చేసింది. వెలగపూడిలో సిఎం క్యాంప్ కార్యాలయంలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ లో పలు నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు.. నామినేటెడ్ పోస్టుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకోవడంతో పాటు అందులో లోటుపాట్లు సవరించేలా కొత్తం చట్టం తెచ్చే ప్రతిపాదనపై కేబినెట్ లో ప్రధానంగా చర్చ జరిగింది.

2



## రూ.1.40 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి: జగన్

**అమరావతి:** గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల్ని కూడా ఇతర శాఖల్లో ఎందుకు మారుస్తున్నారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. వాలంటీర్లను ఎలా మోసం చేశారో, ఉద్యోగుల్ని అలాగే మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వలేదు కానీ.. 2 లక్షలకు పైగా వాలంటీర్ల ఉద్యోగాలు తీసేశారని విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐఆర్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారని, ఇప్పటి వరకు రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.

ఉద్యోగులకు మెరుగైన పిఆర్సీ ఇస్తామని చెప్పి పీఆర్సీ ఛైర్మన్ ను ఇంటికి పంపించేశారని మండిపడ్డారు. ఏ నెలలో ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇచ్చారో చెప్పాలని జగన్ అడిగారు. 9 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు రికార్డులు బద్దలు కొట్టాయని, 9 నెలల్లో బడ్జెటరీ అప్పులే రూ. 80,820 కోట్లు అని, 9 నెలల్లో అమరావతి పేరు చెప్పి చేస్తున్న అప్పు రూ. 52 వేల కోట్లు అని విమర్శించారు. ఎపిఎండిసి ద్వారా మరో రూ. 5 వేల కోట్ల అప్పు చేశారని, 9 నెలల్లోనే ఏకంగా లక్షా 40 వేల కోట్లపైనే అప్పులు చేశారని, ఈ అప్పుడు ఎవరి జేబుల్లోకి పోతున్నాయని నిప్పులు చెరిగారు. ఇన్ని అప్పులు చేసినా సూపర్-6 పథకాలు అమలు చేశారా?, పేదలకేమైనా బటన్లు నొక్కారా? అని జగన్ దుమ్మెత్తిపోశారు. ఇప్పుడు జరుగుతున్నది ఆర్థిక విధ్వంసం కాదా?, వైసిపి హయాంలో 4 పోర్టులు కట్టామని 10 ఫిషింగ్

మిగతా 2లో

## బీసీ, ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం.. సీఎల్పీ నిర్ణయం



**హైదరాబాద్ :** బీసీ కులగణన సర్వే, ఎస్సీ కులాల వర్గీకరణ అంశాలను గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.. చారిత్రాత్మకంగా బీసీ కులాల గణన చేపట్టిన విషయాన్ని అన్నివర్గాల ప్రజలకు చేరాలని సూచించింది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇవాళ హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎల్పీ సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఇటీవల ప్రారంభించిన ప్రతిష్టాత్మక పథకాలు, నిర్ణయాలతో పాటు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలను

మిగతా 2లో



2లో

### అక్రమ వలసదారుల తరలింపు

## కొత్తేమీ కాదు: జై శంకర్

- అక్రమ వలసదారులను భారత్‌కు తిప్పి పంపిన అమెరికా
- రాజ్యసభలో ప్రకటన చేసిన కేంద్ర విదేశాంగ మంత్రి
- 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని వెల్లడి

## మినీ మేడారం జాతరకు వేళాయే..



మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది.. వారం రోజుల ముందు ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం నిర్వహించే పూజా కార్యక్రమాలు వేడుకలు వైభవంగా నిర్వహించారు.. మేడారంతో పాటు అనుబంధ గ్రామాలు, ఆలయాలలో ఆచార పూజ నిర్వహించారు.. ఆ పూజలు ఎలా ఉంటాయి..? ఏం చేస్తారో తెలియాలంటే.. ఈ కథనం చదవాల్సిందే.. సమ్మక్క సారక్క జాతర.. రెండేళ్లకోసారి మేడారం


మిగతా 2లో

## కేంద్ర మంత్రులకు బీఆర్ఎస్ బృందం విన్నపాలు



2లో

- కెటిఆర్ నాయకత్వంలో ఢిల్లీకి వెళ్లిన బృందం
- కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లతో భేటి
- తెలంగాణలో ఎఐ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని వినతి
- తెలంగాణలో రోడ్లను మరింతగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి



## కీచకులుగా మారిన టీచర్లు.. 13 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం.. గర్భం దాల్చడంతో బయటపడ్డ ఘోరం!

- 8వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల బాలికపై టీచర్ల అత్యాచారం
- మైనర్ అని చూడకుండా బాలికను లొంగదీసుకుని చెరబట్టిన కీచకులు
- ప్రధానోపాధ్యాయుడు బాధితురాలి ఇంటికెళ్లి ఆరా తీయడంతో బయటపడ్డ ఘోరం
- పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన టీచర్లే కీచకులుగా మారారు. విద్యాబుద్ధులు

నేర్పించాల్సిన ముగ్గురు ఉపాధ్యాయులు 13 ఏళ్ల విద్యార్థినిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... తమిళనాడు కృష్ణగిరి సమీపంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో 13 ఏళ్ల బాలిక 8వ తరగతి చదువుతోంది.

అయితే, గత కొన్ని రోజులుగా విద్యార్థిని స్కూల్‌కి రావడం లేదు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు, తోటి విద్యార్థినులు ఆరా తీయగా దాటవేత ధోరణితో సమాధానం చెప్పుకొచ్చింది. దాంతో ప్రధానోపాధ్యాయుడు విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆమె తల్లిని అడిగారు. తమ కుమార్తె గర్భం దాల్చిందని, అబార్షన్ చేయించడానికి తీసుకు వెళుతున్నామని చెప్పింది. దీనికి పాఠశాలలో పనిచేస్తున్న

మిగతా 2లో

# నామినేటెడ్ పోస్టులలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్

అలాగే, ప్రాజెక్టులు మినహా ఏపీ సీఆర్డీఏ చేపట్టే పనులకు టెండర్ల పరిమితి పెంపు కోసం నిబంధనల సవరణకు ఏపీ కేబినెట్ ప్రతిపాదన చేసింది. దీంతో పాటు టీటీడీలోని పోటులో పని చేసే వర్కర్లను సూపర్ వైజర్లుగా అప్ గ్రేడ్ చేస్తూ మంత్రివర్గంలో చర్చ జరిగింది. వీరిని సీనియర్ అసిస్టెంట్ కేడర్కు పదోన్నతి కల్పించే ప్రతిపాదనలు చేశారు. ఇక, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదనపై ఏపీ కేబినెట్ చర్చించింది .ఇక, తిరుపతి జిల్లాలోని చెన్నై %-% బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారంగా ఎకరానికి 8 లక్షల రూపాయల చొప్పున ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ లో ప్రతిపాదనలు చేసింది. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తమ్మినపట్నం గ్రామం, కోట మండలంలోని కొత్తపట్నం గ్రామ పరిధిలో పరిహారం పెంపు ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, భారత్ లో తయారైన విదేశీ మద్యం, బీర్, ఎఫ్ఎల్ స్పిరిట్లపై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణకు ప్రతిపాదన చేసింది ఏపీ కేబినెట్.

ఎమ్ఎస్ఎంఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇండస్ట్రీలిస్టులకు అనేక ప్రోత్సహకాలు ఇచ్చారు. అయితే ఈసారి దాంట్లో స్వల్ప మార్పులు చేస్తూ కేబినెట్ ఆమోదించింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్లో కీలక నిర్ణయం తీసుకున్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. పోలవరం నిర్వాసితులకు సంబంధించి గత టీడీపీ ప్రభుత్వంలో, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రెండు సార్లు నగదును రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఓ వైపు పోలవరం నిర్మాణం జరుగుతుండగానే.. మరోవైపు పోలవరం నిర్వాసితులకు రిహబిలిటేషన్ చేసే విధంగా కేబినెట్లో చర్చించారు. సాధ్యమైనంత త్వరగా అక్కడి నిర్వాశితులకు నష్టపరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు అస్వస్థత కారణంగా నేటి కేబినెట్ సమావేశానికి దూరంగా ఉన్నారు.. ఇదే విషయాన్ని ముందుగానే సమాచారాన్ని అందించారు.

# మినీ మేడారం జాతరకు వేళాయే..

మహా జాతర నిర్వహించడం ఆనవాయితీ%ొ% కానీ క్రమక్రమంగా మినీ జాతర కూడా భక్తుల తాకిడి పెరుగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలోనే మినీ జాతర కూడా ప్రాశస్త్యంలోకి వచ్చింది.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో సమ్మక్క, సారక్క మినీ మేడారం జాతర నిర్వహించడానికి ఆదివాసి పూజారులు ముహూర్తం ఫిక్స్ చేశారు.. అయితే ఈ జాతర నిర్వహణకు వారం రోజుల ముందు ఆదివాసీల ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించారు. బుధవారం మేడారంతో పాటు, అనుబంధ గ్రామాలు, ఆలయాలలో ఊరుకట్టు నిర్వహించారు.. ఆలయాలు శుద్ధిచేసి ఆదివాసి ఆచార సాంప్రదాయ పూజలు నిర్వహించడం ఒక సాంప్రదాయ వేడుక.. మినీ జాతరకు సరిగ్గా వారం రోజుల ముందు నిర్మించిన ఈ పూజ కార్యక్రమాల సందర్భంగా ఆదివాసీ పూజారులు మేడారం గ్రామంలోని సమ్మక్క ఆలయంలో పూజ నిర్వహించారు.. ఆలయం శుద్ధి చేసిన అనంతరం ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించారు.

అదే సమయంలో కన్నేపల్లిలోని సారలమ్మ ఆలయంలో, కొండాయిలోని గోవిందరాజు, ఆలయంలో పూనుగొండ్లని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా బయ్యక్కపేటలో సమ్మక్క పూజారులు గుడిమెలికి ఆదివాసి ఆచార సాంప్రదాయ పూజ నిర్వహించారు.. మరో వైపు నాయకపోడు పూజారులు ఘట్టమగుట్ట వద్ద ఎదురుపిల్ల వేడుక నిర్వహించారు.. అదే సమయంలో పొలిమేర దేవతలకు కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలకు అంకురార్పణ చేశారు.. కాగా.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో జరిగే మినీ మేడారం జాతర కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.. దీంతోపాటు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు.

# కేంద్ర మంత్రులకు బీఆర్ఎస్ బృందం విన్నపాలు

**న్యూఢిల్లీ :** తెలంగాణలో ప్రధానమైన పలు రోడ్లను మరింత విస్తృత పర్చేందుకు, అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లకు వినతిపత్రాలు అందజేసింది తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, మాజీ ఎంపీ బీ.వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లతో ఉన్న బృందం ఇవాళ పార్లమెంట్ ఆవరణలోని కార్యాలయాల్లో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లతో విడి విడిగా భేటీ అయ్యారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ (విద్యా శాఖ) మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు తెలంగాణకు ఐఐఎంను వెంటనే మంజూరు చేయాలని, పలు ట్రిపుల్ ఐటీలు, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో నవోదయ పాఠశాలలను నెలకొల్పాలని కోరారు. అలాగే తెలంగాణలో రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని మరో కేంద్ర మంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశారు.. బీఆర్ఎస్ నేతలు చెప్పిన అంశాలు, కోరిన పనుల పట్ల కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు.ఇక ఈసందర్భంగా కేంద్ర మంత్రులు గడ్కరీ, ధర్మేంద్రలకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు కేటీఆర్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు బాల్క సుమన్, డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, ఆంజనేయులు గౌడ్, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రెండు రోజుల కేటీఆర్ అక్కడే...**

ఇక ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. దీనిపై న్యాయవాదులతో మాట్లాడేందుకు రెండు రోజుల పాటు కేటీఆర్ ఢిల్లీలోనే ఉండనున్నారు..ఈ రెండు రోజుల కార్యక్రమంలో కేటీఆర్ బృందం పలువురు కేంద్ర మంత్రులను కలువనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి..

**సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దు: కెటిఆర్**

హైదరాబాద్: యుజిసి నూతన మార్గదర్శకాలపై అభిప్రాయాలను నివేదించామని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ తెలిపారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా యుజిసి నూతన నిబంధనలు ఉన్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ తో కెటిఆర్ సమావేశమయ్యారు. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడారు.


సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్ కు అప్పగించేలా నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకోవడం మంచిది కాదని హితువు పలికారు. నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబిసి విద్యార్థులకు అన్యాయం జరిగిందని కెటిఆర్ బాధను వ్యక్తం చేశారు. యూజిసి నిబంధనలపై అభ్యంతరాలను 6 పేజీలతో నివేదిక ఇచ్చామని స్పష్టం చేశారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించామన్నారు. ఎన్ హెచ్- 365 బి రహదారిని పొడిగించాలని గడ్కరీని కోరామని, సిరిసిల్ల నుంచి కోరుట్ల వరకు ఎన్ హెచ్-360 బి రహదారిని పొడిగించాలని వినతులు ఇచ్చామని కెటిఆర్ పేర్కొన్నారు.

# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?



పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది.తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రోకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!



**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

## అమెరికా నుంచి తిరిగివచ్చిన భారతీయుల పరిస్థితి ఏంటి? ఇక్కడా సమస్యలు తప్పవా..?

డాలర్ల వేటలో విదేశంలో చాలా కష్టాలు పడ్డారు. ఇక స్వదేశంలో వాళ్లు ఊపిరి పీల్చుకోవచ్చా? భారత్లో పెద్దగా సంపాదించలేకపోయినా, కావాల్సినంత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉంటాయా..? అయితే వాళ్లు ఇక్కడ ఎలాగోలా హాయిగా బతికేయొచ్చనుకుంటే, అదంత ఈజీ కాదంటున్నారు నిపుణులు.ఈ అక్రమ వలసదారులు భారత్లో అడుగు పెట్టగానే చాలా రకాల పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందులో మొదటిది మెడికల్ స్క్రీనింగ్. ఎయిర్పోర్టులో ల్యాండ్ అవ్వగానే వాళ్లు ఇంటికి పోవడానికి వీలు ఉండదు. ఎయిర్పోర్టులోనే వాళ్లకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అందులో వాళ్లకు అంటువ్యాధులు, తీవ్రమైన రోగాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తారు. అలాంటివి ఏమైనా ఉంటే వాళ్లను క్వారంటైన్కు తరలిస్తారు.ఇక నెంబర్ 2..ఇమ్మిగ్రేషన్ ఇంటరాగేషన్. ఇది అత్యంత కఠినంగా ఉంటుంది. అమెరికాలోకి అక్రమంగా వెళ్లిన భారతీయులు.. అక్కడికి ఎలా వెళ్లారు. ఎందుకు వెళ్లారు వంటి ప్రశ్నలను అధికారులు సంధిస్తారు. ఇక అమెరికాలో వాళ్లకు ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయో ఆరా తీస్తారు. అక్కడ సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారా? సంఘ వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయా అనే అంశాలపై గుచ్చిగుచ్చి ప్రశ్నించే అవకాశముంది. ఈ ఇమ్మిగ్రేషన్ ఇంటరాగేషన్లో పోలీసులతో పాటు ఇంటెలిజెన్స్ అధికారులు కూడా పాల్గొంటారు. ఒకవేళ అక్రమ వలసదారులు ఏదైనా తప్పు చేసినట్లు, ఈ ఇంటరాగేషన్లో తేలితే వాళ్లకు ఇబ్బందులు తప్పవు. ఫారినర్స్ యాక్ట్ ఉల్లంఘన కింద వాళ్ల పాస్పోర్టును రద్దు చేస్తారు. వాళ్లు ఇక విమానం ఎక్కడానికి కూడా వీలు ఉండదు. ఎక్కడికి పడితే అక్కడికి స్వేచ్ఛగా వెళ్లే అవకాశం ఉండదు. ఎక్కడకు వెళ్లాలన్నా అధికారుల అనుమతి తీసుకోవాలి.

దీనికితోడు వాళ్లను బ్లాక్లిస్ట్లో పెడతారు. వాళ్ల మీద క్రిమినల్ ప్రొసీడింగ్స్.. అంటే వాళ్ల నేర కార్యకలాపాలపై విచారణ మొదలవుతుంది. వాళ్ల బ్యాంకు అకౌంట్లు సీజ్ అయిపోతాయి. దీంతో ఆర్థికంగా కూడా తిప్పలు తప్పవు. భారత్లో కూడా ఉద్యోగాలు రావు. ఇలా అన్ని రకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

## అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు: జై శంకర్

**అమెరికా :** అమెరికా ప్రభుత్వం భారత్ కు అక్రమ వలసదారులను ప్రత్యేక విమానంలో తిప్పి పంపిన నేపథ్యంలో, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జై శంకర్ నేడు రాజ్యసభలో ప్రకటన చేశారు. అక్రమ వలసదారుల తరలింపు అనేది కొత్తేమీ కాదని అన్నారు. చాలా ఏళ్ల నుంచి దేశ బహిష్కరణలు జరుగుతున్నాయని, 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు చూస్తూనే ఉన్నామని తెలిపారు. ఇలాంటి బహిష్కరణల సమయంలో కొందరు ప్రాణాలు కోల్పోతుంటారని వివరించారు. అక్రమ వలసలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉందని జై శంకర్ స్పష్టం చేశారు. ఒక్క భారత్ అనే కాకుండా... అన్ని దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోందని వెల్లడించారు. తమ దేశస్థులు చట్టవిరుద్ధంగా విదేశాల్లో ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

## బీసీ, ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం.. సీఎల్పీ నిర్ణయం

ప్రజల్లోకి తీసుకువెళ్లడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యాచరణపై సీఎం దిశానిర్దేశం చేశారు.. అలాగే బీసీ, ఎస్సీ వర్గీకరణపై రెండు బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించింది. ఈ సభలకు రాహుల్ గాంధీ, ఖర్గేను ఆహ్వానించాలని సీఎల్పీ తీర్మానించింది. ఇక కులగణన సర్వే పై విపక్షాలు చేస్తున్న విమర్శలపై ధీటుగా స్పందించాలని రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు సూచించారు. త్వరలోనే స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ రానుందని కూడా ప్రస్తావించారు.. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.%కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎల్పీ సమావేశానికి పార్టీ ఫిరాయించిన 10మంది ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉండటం, శాసనసభ కార్యదర్శి నుంచి నోటీసులు వచ్చిన నేపథ్యంలో వివాదాన్ని మరింత జఠిలం చేసుకోకుండా సీఎల్పీ సమావేశానికి హాజరుకావడం మంచిది కాదనే అభిప్రాయంతోనే దూరంగా ఉన్నట్లు సమాచారం.

## రూ.1.40 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి: జగన్

హార్బర్లు నిర్మించే కార్యక్రమాలు చేశామన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఏమైనా కొనసాగుతున్నాయా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ అని ప్రచారం చేశారని, బటన్ నొక్కడం గొప్పనా? ముసలావిడ కూడా బటన్ నొక్కుతుంది అని చురకలంటించారు. కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా.. హామీలు గ్యారంటీ అని ఇంటింటికీ బాండ్లు కూడా పంచారని జగన్ దుయ్యబట్టారు˘ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సంధర్భంగా జగన్ మీడియాతో మాట్లాడారు. మిథున్ రెడ్డికి మద్యానికి సంబంధం ఏమిటని నిలదీశారు. ఎవర్నో ఒకర్ని ఇరికించడం కేసు పెట్టడం సరియైనది కాదని హితువు పలికారు. ఎవరైనా ఎందుకు డబ్బులు ఇస్తారని మండిపడ్డారు.

మద్యం రేట్లు మేం పెంచామా?%ొ% మద్యం బేసిక్ రేట్లు పెంచి.. సరఫరా తగ్గించిన తనకు లంచాలు ఇస్తారా? అని జగన్ బాధను వ్యక్తం చేశారు. మద్యం రేట్లు పెంచి సరఫరా పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మమూళ్లు ఇస్తారా? అని జగన్ దుయ్యబట్టారు. తన లాగా ఎందుకు చంద్రబాబు బటన్ నొక్కలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. తనకు డబ్బుపై వ్యామోహం లేదని, అందుకే డిబిటిలో రెండున్నర లక్షల కోట్లు ఇచ్చామన్నారు. బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని, ప్రలోభాలకు లొంగో, భయపడో లేక రాజీపడో అటు పోతే విశ్వసనీయత సంగతేంటి? అని జగన్ అడిగారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని, ఐదేళ్లు కష్టపడితే మన టైం వస్తుందని, విశ్వసనీయత ముఖ్యమన్నారు. ఇది మాజీ ఎంపి విజయసాయిరెడ్డికైనా, మిగతావారికైనా వర్తిస్తుందని జగన్ దుయ్యబట్టారు.

## కీచకులుగా మారిన టీచర్లు.. 13 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం.. గర్భం దాల్చడంతో బయటపడ్డ ఘోరం!

ముగ్గురు ఉపాధ్యాయులు ప్రకాశ్ (37), ఆరుముగం (45), చిన్నస్వామి (57) కారణమని చెప్పడంతో ప్రధానోపాధ్యాయుడు నివ్వెరపోయారు. దాంతో వెంటనే ఈ ఘటనపై ఆయన పోలీసులకు సమాచారం అందించి, బాలిక పేరెంట్స్ తో జిల్లా బాలల భద్రతాధికారులకు ఫిర్యాదు చేయించారు. పోలీసులు ముగ్గురు కీచక ఉపాధ్యాయులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## హైదరాబాద్-విజయవాడ మధ్య ఈవీ బస్సులు.. టికెట్ ధర రూ. 99 మాత్రమే!

**- ఈటీవో మోటార్స్తో కలిసి ఈవీ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చిన ఫ్లిక్స్ బస్ ఇండియా - బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ప్రయాణికులకు ఇది శుభవార్తే. కేవలం 99 రూపాయలతో సౌకర్యవంతంగా హైదరాబాద్ నుంచి విజయవాడ చేరుకోవచ్చు. ఈ రెండు నగరాల మధ్య ఈవీ (విద్యుత్తు వాహనాలు) బస్సులు అందుబాటులోకి వచ్చాయి. ఈటీవో మోటార్స్తో కలిసి ఫ్లిక్స్ బస్ ఇండియా అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ బస్సులను నిన్న బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటీవో మోటార్స్ సీఎంవో వైఎస్ రాజీవ్, ఫ్లిక్స్ బస్ ఇండియా ఎండీ సూర్య ఖురానా మాట్లాడుతూ.. మూడు నాలుగు వారాల తర్వాత హైదరాబాద్-విజయవాడ మధ్య ఈవీ బస్సులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం విజయవాడ-విశాఖపట్నం మధ్య ఈవీ బస్సు సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. సేవలు ప్రారంభమైన తర్వాత నాలుగు వారాల పాటు హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం రూ. 99తో ప్రయాణించవచ్చని వివరించారు. అన్ని ప్రభుత్వ పథకాలు ఈ బస్సుల్లో వర్తిస్తాయని, 5 గంటల్లోనే గమ్యస్థానం చేరుకోవచ్చన్నారు. ఈ బస్సుల్లో 49 మంది ప్రయాణించవచ్చని, రానున్న రోజుల్లో స్లీపర్ కోచ్ బస్సులను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్తు వాహనాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు.

సత్యమేవ జయతే



## వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ధర్నా.




**సత్యమేవ జయతె వికారాబాద్ టౌన్.** వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ మెంబర్ నూలి శుభప్రద పటేల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం. జరిగింది. వారు మాట్లాడుతూ వీఆర్ఏ అక్రమ అరెస్టులను తీవ్ర%శీ%గా ఖండించారు సిపిఎం జిల్లా నాయకులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వీఆర్ఏలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ధర్నా కార్యక్రమంలో సుజీత్. తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల నియోజకవర్గానికి పది కోట్ల 40 లక్షల నిధులు మంజూరు:చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య



చేవెళ్ల నియోజకవర్గం 5 మండలలకు సీఆర్ఆర్ లోని ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 10 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు అయ్యాయని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య తెలియజేసారు..
ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య గారు మాట్లాడుతూ చేవెళ్ళ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిలో భాగంగా పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి సీతక్క చొరవతో రూ.10 కోట్ల 40లక్షల సీఆర్ఆర్ (%ాజుూా%) నిధులు మంజూరయ్యాయి అని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం చేసారు...ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...

## చాయ్ ప్యాలెస్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవ జయతే-సిర్గాపూర్** సిర్గాపూర్ మండలం గోసాయిపల్లి తాజా మాజీ సర్పంచ్ సాయ గౌడ్ గారి కుమారులు నూతనంగా ఏర్పాటుచేసిన చాయి ప్యాలెస్ ను సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు తాజా మాజీ సర్పంచ్ సాయ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## యాసంగీలో పండించే పంటల వివరాలు తెలపగలరు ఖేడ్ ఏడిఏ



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం లోని రైతులు యాసంగిలో పండించే పంటల వివరాలను తమ క్లస్టర్ పరిధిలోని ఏఈఓ ల వద్ద ఆన్లైన్లో నమోదు చేసుకోగలరని ఏడిఏ నూతన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి రైతు తను పండించే పంటల వివరాలను తప్పనిసరిగా తెలపగలరు దాని ద్వారా పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసే సమయంలో విక్రయించడానికి సులువుగా అవుతుంది లేని పక్షంలో విక్రయించే సమయంలో ఇబ్బంది గురికావలసి వస్తుంది

# కుమ్మరి నాగేశ్వరరావు గారి మరణం తీరని లోటు.



**- తమ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించి, కుటుంబానికి న్యాయం చేయాలి..**

**సత్యమేవ జయతే – ములుగు** ములుగు : 23-01-2025 రోజున బుట్టాయిగూడెం గ్రామసభలో పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన కుమ్మరి.నాగేశ్వరరావు గారు 15 రోజులుగా తన ప్రాణాలతో పోరాడి ఈ రోజు రాత్రి 2 గంటలకు తన తుదిశ్వాస విడిచారని తెలుకొన్ని యంజీయం కూ చేరుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు, బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు గారు, ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న గారు. శ్రీనివాస్ రెడ్డి గారు, చిన్ని కృష్ణ గారు. చేరుకుని పంచనామా చేయించడం జరిగింది..నాగేశ్వరరావు గారి కుటుంబ సభ్యులకు మాట్లాడి వారి పిల్లల భవిష్యత్తుకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు..

# రాష్ట్రంలో కులగణన చేసిన తీరు సరియైన కాదు

**- బీసీ,ఎస్సీ,ఎస్టీ ల జనాభా తగ్గినట్లు చూపుతూ ఓసి ల జనాభా పెరుగుదల ఎలా సాధ్యపడింది**

**- రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి**

**బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నాయకురాలు దాసరి ఉష**



**సత్యమేవ జయతే – పెద్దపల్లి** మన దేశంలో జనాభా :లెక్కలను ప్రతి పది సంవత్సరాలకి ఒకసారి చేస్తారని జనాభా ప్రాతిపదికన లెక్కించిన ప్రతీ సారి జనాభా శాతం పెరుగుతుంటుంది, కాని మన తెలంగాణలో కులగణన చేసినప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీ ల జనాభా తగ్గి కేవలం ఓసి ల జనాభా మాత్రం పెరిగే విధంగా కులగణన చేయడం జరిగిందని బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు అన్నారు. ఈ విధమైన కులగణన సరియైనదా కాదా అనే అనుమానాలున్నాయని తెలిపారు. ఇది సరియైనది కానప్పుడు ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది ఈ ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా బీసీలు ఎందరున్నా ఎలక్షన్ మానిఫెస్టో లో కేవలం 42% మాత్రమే రిజర్వేషన్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారని మరీ 56.3% జనాభా కి 42% ఇవ్వడం సరికాదని, మేం ఎంతో మాకంత రావాలిసిందేనని మండిపడ్డారు. అదేవిధంగా ఓబీసీ లకి విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల్లో మా జనాభా అనుగుణంగా రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. మరీ దాని గురుంచి మాట్లాడిందే లేదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో చేసిన డేటాను చెప్పడేమా..! కార్యాచరణ చేయడానికి తావు ఉందా లేదా అని ప్రశ్నించారు.

# మాదిగల పై కపట ప్రేమ చూపిస్తున్న మంత్రి దామోదర్ రాజానర్సింహా రాజీనమా చేయాలి

**-15 లక్షలు ఉన్న మాలలకు 5% ఇస్తే**

**-32 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు 12% ఇవ్వాలిగా ఇక్కడ మాట్లాడని మీ ఉన్నత చదువులు ఎందుకు**

**కాశపాగ ఇమ్మయ్య**

**జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు**

**చట్టం**



**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**మాదిగ మరియు మాదిగ ఉపకులాల శ్రేయస్సు కోసం ముపై సంవత్సరాల సుధీర్ఘ పోరాటం చేసిన ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ( %వీ=ూా% )ది ఇంత గొప్ప కమిట్మెంట్ తో తన జీవితాన్ని మొత్తం ఈ ఉద్యమానికే సమర్పించిన గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ కు దేశంలో ఉన్న మాదిగ జాతి మొత్తం రుణపడి ఉంటుందని అయన అన్నరు ఏబీసీడీ వర్గీకరణ అనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చోరువా తీసుకొని ప్రతి అంశాన్ని క్లుప్తంగా పరిశీలించి మాదిగలకు జరుగుతున్న అన్యాయన్ని పరిశీలించి అన్ని కమిషన్ లు చేసిన సర్వేలను పరిగణలోకి తీసుకొని సుప్రీం కోర్టు ద్వారా తీర్పును వెల్లడి చేశారు దీనికి కేద్ర ప్రభుత్వనికి ధన్యవాదలు తెలిపారు ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ ఏబీసీడీ కి అనుకూలం అని చెప్పి
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి దేశం లోనే అన్ని రాష్ట్రల కంటే ముందుగానే తెలంగాణ రాష్ట్రం లో ఇప్పటికె ప్రకటించిన నోటిఫికేషన్ లలో కూడా ఏబీసీడీ ని అమలు చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి గారు నెలలు గడిచిన మళ్ళీ ఆ ఊసే ఎత్తలేదు చివరకు గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ రాష్ట్రం నడి బొడ్డులో లక్షల డప్పులు వేల గొంతులఅనే బ్రాహ్మోత్తర కార్యక్రమన్ని రూపాదిస్తే రాష్ట్రం లో ఈ కార్యక్రమం యొక్క స్పందనని చూసి మాదిగలతో పెట్టుకుంటే మనకు మనుగడ ఉండదని తెలుసుకొని వెంటనే ఏబీసీడీ వర్గీకరణ అంశంని లేవనేత్తి మాదిగలకు 9% మాలలకు 5% తో ప్రకటన చేశారు
అయితే ఈ ప్రకటన సమయంలో అలాగే అనేకసార్లు ముఖ్యమంత్రి తో చర్చలు జరిపిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా ఎందుకు ఈ రిజర్వేషన్ల మీద ఎందుకు మాట్లాడలేదు 15 లక్షలు ఉన్న మాలలకు 5% ఇస్తున్నప్పుడు 32 లక్షల పై చిలుకూగా ఉన్న మాదిగలకు 11% పైననే రావాల్సిన వాట 9% ప్రకటించిన
ఉన్నత విద్యావంతుడైనా పేద్ద పెద్ద చదువులు చదివిన గౌరవ మంత్రి దామోదర్ రాజనర్సంహా ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదో అయన చెప్పాలని అయన అన్నారు దీన్ని బట్టి చూస్తేనే అర్థం అవుతుంది మాదిగల పై జిల్లా మంత్రి దామోదర్ రాజానర్సింహా కు ఉన్న ప్రేమ ఎంత అని మంత్రివర్యులకు మాదిగల మీద ప్రేమ లేదు దోమ లేదు కేవలం రాజకీయలలో రిజర్వేషన్ కోసం వాడుకోవడానికి మాత్రమే చాలా సందర్భాలలో దీన్ని రుజువు కూడా చేశారు మొన్నటికి మొన్న జులై మాసం లో ముగ్గురు ముక్కుపచ్చలు అరని మాదిగ బిడ్డలు నిర్లాక్షణ్యంగా రోడ్ ప్రమాదం లో చనిపోతే కనీసం పరామర్శించని మంత్రి అలాగే అయన కింద పని చేయడానికి నామినేటెడ్ పోస్టుల భర్తీ లో ఒక్క దళితునికి చోటు ఇవ్వని మంచి మనసున్న మంత్రి అయినా మళ్ళీ ఇంకోక్కసారి దళితుల పేరుతో రిజర్వేషన్ లో పోటీ చేయండి కడుపులో పెట్టి చూసుకుంటారు నా మాల మాదిగ అన్నదమ్ములు అని అన్నారు ఈ కార్యక్రమం లో కాకతీయ యూనివర్సిటీ నాయకులు ఎర్రోళ్ల పొచ్చాయ్య పాల్గొన్నారు



## పెళ్ళి ప్రధానం వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి

**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలము ర్యాలమడుగు గ్రామ ఆప్తుడు దొంతిగారి సాయిలు గారి కూతురు పెళ్లి ప్రధానంలో పాల్గొనీ నూతన వధువుకి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముందుగా సాయిలు కు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జగ్గప్ప. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీబి ఎక్సరే పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం...



**సత్యమేవ జయతే – జిన్నారం** టిబి ఎక్సరే పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి ఆదేశాలను సారం జిన్నారం మండలంలోని జంగంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం మండల వైద్యాధికారి డాక్టర్ కోమలి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంగా కోమలి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రత్యేకంగా టిబి వ్యాధి పరీక్షలు ఎక్సరే తదితర సౌకర్యాలు ఉన్నాయని గ్రామంలో అలాంటి బాధితులు ఉన్నట్లయితే ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గ్రామంలో ముందస్తుగా అవగాహన కల్పించకపోవడంతో కొంతమంది మాత్రమే పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు కార్యక్రమంలో పీహెచ్ఎన్ మధులత, సిహెచ్ఓ బాలరాజు గౌడ్ ఏఎన్ఎం ప్రేమలత అనురాధ ఆశా వర్కర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# "తండేల్" సినిమా అసోసియేట్ డైరెక్టర్ గా కురవి కుర్రోడు...

**"తండేల్" సినిమా**

**అసోసియేట్ డైరెక్టర్ గా కురవి కుర్రోడు...**

**- రేపు దేశవ్యాప్తంగా విడుదల కానున్న "తండేల్"**

**- వారసత్వపు వాసనలు లేకుండా**

**సినిమారంగంలో అడుగుపెట్టడం, అసోసియేట్**

**డైరెక్టర్ స్థాయికి చేరుకోవడం ఆషామాషీ ముచ్చట**

**ఏమి కాదు...!!**



**సత్యమేవ జయతే – మహబూబాబాద్** మహబూబాబాద్ : కాలాన్ని, భవిష్యత్తును పణంగా పెట్టి, అవమానాలను దిగమింగుతూ..!, అవకాశాలను అనుక్షణం వెదుక్కుంటూ..!!, ఆకలిని, నిద్దురను, కుటుంబాన్ని మరిచిపోయి మరయంత్రంలా మారిపోయి, వందలాదిమందిని మెప్పించి.., తమ ప్రతిభతో ఒప్పిస్తే తప్పా... వెండితెర పైన పేరు కనబడదు...!!!

మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన ఓ..కుర్రోడు ఒంటరిగా సినిమారంగుల ప్రపంచంవైపు అడుగులు వేసాడు.., అడ్డుగా వచ్చిన అవరోధాలను దాటుకుంటూ తనకు తానే ఓ..బాటను వేసుకున్నాడు.

కఠోరశ్రమతో భారీ అంచనాల నడుమ అసోసియేట్ డైరెక్టర్ గా ఎదిగాడు. భారతదేశ వ్యాప్తంగా రేపు (ఈనెల 7వ తేదీన) విడుదల కానున్న నాగచైతన్య సాయిపల్లవి నటించిన తండేల్ చిత్రంతో తానేం చేసాడో చూపించబోతున్నాడు...

మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన కొదుమూరి వెంకటేశ్వర్లు-నాగమణి దంపతుల చిన్నకుమారుడు కొదుమూరి శ్రీనాథ్.., మొదటినుంచీ సినిమాలపై ఆసక్తితో చిన్నతనం నుండే షార్ట్ ఫిల్మ్ ల నిర్మాణంతో తన ప్రతిభను చాటుకున్నారు.

సినిమారంగంలో నిలదొక్కుకోవాలనే ఆశతో ఆలోచనతో అటువైపుగా అడుగులు వేసాడు. మొదట అమ్మ, నాన్న, కుటుంబసభ్యులు కొంత ఆందోళనకు గురైనా... శ్రీనాథ్ బలమైన ఆకాంక్ష, కష్టపడుతున్న తీరు క్రమంగా వారిలోను మార్పు తెచ్చింది. అడ్డు చెప్పడం మానుకొని, ఆసరాగా నిలవడం ప్రారంభించారు. తాను ఏం..చేస్తున్నాను, ఎక్కడ, ఎప్పుడు, ఎలా ఉంటున్నాను, అనే ఏ..అంశాన్ని ఇంటిదాకా, తన ఊరుదాకా..., రానిచ్చేవాడు కాదు శ్రీనాథ్...

ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అసోసియేట్ డైరెక్టర్ స్థాయికి చేరుకున్నాడు.లి భారీ తారాగణంతో, భారీ అంచనాలతో నిర్మించబడిన తండేల్ సినిమా కు అసోసియేట్ డైరెక్టర్ గా వ్యవహరించాడు. లితన ఇంటి పేరుతో పాటు తన ఊరి పేరు కూడా వెండితెరపై కనపడాలని తన ఊరి పేరు (కురవి)ను పేరు లో భాగం చేసుకున్నాడు శ్రీనాథ్..

ఈ చిత్రం ఘన విజయాన్ని సాదించాలని, మన.. కురవి కుర్రోడు కొదుమూరి శ్రీనాథ్ దర్శకుడిగా ఎదగాలని కోరుకుందాం...

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి






**సత్యమేవజయతే హైదరాబాద్** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు ఆస్తులు వాపస్




**కుమారులు పట్టించుకోవడం లేదని సీపీ ను పిర్యాదు**

**చేసిన తల్లితండ్రులు**

**సత్యమేవ జయతే –రామగుండం** గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయానికి పోతారం గ్రామం, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మా అను ఇద్దరు వచ్చి తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనిపై కి 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము మరియు కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు. కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపి ను ఫిర్యాదు చేయగా వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినాడు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అన్నారు.



ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసిన జగ్గీ వాసుదేవ్ ఈశా ఫౌండేషన్ కొనసాగిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి వివరించారు.

## డిసిసిబి బ్యాంకును సందర్శించిన మాజీ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మించిన డీసీసీబీ బ్యాంకును నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డీసీసీబీ బ్యాంక్ నూతన భవనాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో నారాయణఖేడ్ కు మంజూరు చేయించానని తెలిపారు ఆతర్వాత మాజీ ఎమ్మెల్యేని బ్యాంకు మేనేజర్ శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు విజయ్, పవన్ పాటిల్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## నారాయణఖేడ్ నియోజకవర్గానికి తీరనున్న లోవోల్టేజ్ సమస్య నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి

## -నూతన విద్యుత్ లైన్, మరమ్మతులకు రూ.4.39 కోట్లు మంజూరు నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో లోవోల్టేజ్ సమస్య తీరనుందని శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ లైన్,విద్యుత్ తీగల మరమ్మతులకు రూ.4.39 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కంగ్టి మండలం దెగులవాడి 11 కెవి సబ్ స్టేషన్ నుండి 11 గ్రామాలకు 42 కిలోమీటర్ల విద్యుత్ లైన్ కు రూ. 23 లక్షలు,కంగ్టి రూరల్ పరిధిలోని 11కెవి సబ్ స్టేషన్ నుండి 32 కిలోమీటర్ల 11 గ్రామాలకు విద్యుత్ లైన్ కు రూ.18 లక్షలు, లో వోల్టేజ్ ఉన్న రాసోల్,పెద్దనాగూర్, తుర్కవడగామ,చౌకన్ పల్లి,బొర్గి, ఎన్కెమూరి,చాప్టా కె గ్రామాలకు రూ.18 లక్షలు, నారాయణఖేడ్ మండల పరిధిలోని హనుమంతరావుపేట్ గ్రామంలో 25 కిలో మీటర్ల లైన్ కు రూ.5 లక్షలు, లోవోల్టేజ్ ఉన్న మనూర్ మండలం బోరంచ,బాదల్గామ,తోర్నల్,ఎన్జీహుక్రాన,బెల్లపూర్,మైకోడ్, పులకుర్తి గ్రామాలకు రూ.21 లక్షలు,నాగల్ గిద్దా మండలం ఇరక్ పల్లి 11 కెవి సబ్ స్టేషన్ నుండి 20 తండాలకు,5గ్రామాలకు 48 కిలోమీటర్ల లైన్ కు రూ.8 లక్షలు,నాగల్ గిద్దా మండలం పరిధిలో లోవోల్టేజ్ ఉన్న గరిడేగావ్,రామచందర్ తండా, ఎస్గి,శ్యామ తండా,మేఘ నాయక్ తండా,ఫతు నాయక్ తండా,కొండ నాయక్ తండాకు రూ.21 లక్షలు, కల్హేర్ మండలం పరిధిలో లోవోల్టేజ్ ఉన్న కిష్టాపూర్,కల్హేర్ ఎస్సికాలోని, మాసాన్ పల్లి నూతన లైన్ కు రూ.9 లక్షలు,నారాయణఖేడ్ మండల పరిధిలో లోవోల్టేజ్ ఉన్న ఆనంతసాగర్,నమలిమేట్,తుర్కాపల్లి,గంగాపూర్,చప్టా కె,శేరి తండాకు రూ.18 లక్షలు,నిజాంపేట్ మండలం పరిధిలో లోవోల్టేజ్ ఉన్న ఖానాపూర్ జె,తెట్టకుంటా తండా,ఎనక్ పల్లి తండా,గడ్డ తండా,బల్కంచెల్కతండా,నాగ్దార్,మొద్దలకుంట తండా,నిజాంపేట్ గ్రామంకు రూ.24 లక్షలు,సిర్గాపూర్ మండలం పరిధిలో లోవోల్టేజ్ ఉన్న కడపల్ ఎస్సి కాలని,గోసాయిపల్లి, పోచపూర్ ఎస్సి కాలని,పొట్ పల్లి, చీమల్ పాడ్,సూర్య తండా, సిర్గాపూర్,పటేల్ తండా, అంతర్గామ తండాకు రూ.27 లక్షలు,కిష్టాపూర్ నుండి కల్హేర్ వరకు 33 కెవి 7 కిలో మీటర్ల లైన్ కు రూ.49.49 లక్షలు,కంగ్టి నుండి తడ్కల్ వరకు 33 కెవి 14 కిలోమీటర్ల లైన్ కు రూ.98 లక్షలు, నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో ఎస్సి,ఎస్టీ,బిసిలకు 2000 స్తంభాలకు గాను రూ.1కోటి మంజూరు చేసినట్లు తెలిపారు.మనూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభించిగా, సిర్గాపూర్ మండల కేంద్రంలో 132 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా రెండు 33/11 కెవి సబ్ స్టేషన్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలో అది కూడా మంజూరు చేయిస్తామన్నారు.24 గంటలు నాణ్యమైన నిరంతరం విద్యుత్ అందించాలని లక్ష్యంతో ప్రత్యేక నిధులు కేటాయించి విద్యుత్ సమస్యను తీర్చడం జరిగిందన్నారు.

### మిర్చి ధర పతనం రైతు విలవిల



**సత్యమేవజయతేడెస్క్**మార్కెట్లో ధర లేక మిర్చి రైతులు మరింత సతమతమవుతున్నారు. పోయిన ఏడాది క్వింటా రూ.35వేలుకుపైగా పలికిన ధర ప్రస్తుతం రూ.17 వేలలోపే పలుకుతోంది.అంతర్జాతీయ మార్కెట్లో మిర్చికి డిమాండ్ లేకపోవడం, చైనా, బంగ్లాదేశ్ వంటి దేశాలకు ఎగుమతులు మందగించడంతో ధరలు పతనమవుతున్నాయి. 2024 ఖరీఫ్లో పండిన కొత్త మిర్చి మార్కెట్కు వచ్చే తరుణంలో ధర తగ్గడంతో రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లైంది.

## తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**సత్యమేవజయతేసంగారెడ్డి** తెలంగాణ నర్సింగ్ అఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్ఓఏ) క్యాలెండర్ ను గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రం ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్,టీఎన్ఓఏ జిల్లా అధ్యక్షురాలు ఏ.లక్ష్మి,వైస్ ప్రెసిడెంట్ కె. సుమలత,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి ఇమ్రాన్ అలీ కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఆర్ఎంఓ ఆంజనేయులు,ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ సందీప్, మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ స్నేహ జిగిషా,అడిషనల్ డైరెక్టర్ విజయ శాంతి, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ,టీఎన్ఓఏ కార్యదర్శి ఆర్.నాగేందర్,సహాయ కార్యదర్శి ఆర్.సురేష్,కోశాధికారి ఎం. సంగ్రామ్,సోషల్ మీడియా ఎ.గోపాల్,ఈసీ సభ్యులు కె.జ్యోతి, ఎం.డి షఫీ,పి.సుధాకర్ రెడ్డి, పిజి.మన్మోహన్,సిహెచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టును చూసేందుకు వచ్చి వ్యక్తి మృతి





**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టును చూసేందుకు వచ్చి ఒక వ్యక్తి మృతి చెందాడు పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి సంగారెడ్డి పట్టణంలోని ప్రగతి నగర్ కు చెందిన మొహమ్మద్ మౌలానా 60 సంవత్సరాలు తోటి స్నేహితులతో కలిసి గురువారం మధ్యాహ్నం సమయంలో సింగూరు ప్రాజెక్టును చూసేందుకు వచ్చారు అనంతరం ప్రాజెక్టు దిగువ భాగంలో సరదా కోసం ఈత కొట్టడానికి నదిలోకి దిగారు మౌలానాకు సరిగ్గా ఈత రాకపోవడం తో నీటిలో ఊపిరాడక నదిలో నే మునిగిపోయాడు అది గమనించిన తోటి స్నేహితులు అక్కడున్న వారికి చెప్పడంతో వారు పుల్కల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు విషయం తెలుసుకున్న పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని అక్కడున్న మత్స్యకారుల సహాయంతో మృతుని శవాన్ని బయటకి తీశారు ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు ఒక్కసారిగా బోరున విలపించారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ అన్నారు

### ఆత్మ విశ్వాసం తో పరీక్షలకు ముందుకు వెళ్ళాలి.




**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ .** జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ వికారాబాద్ పట్టణంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ హాజరైనారు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ముందుకు సాగాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి మల్లేశం పాల్గొన్నారు

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలం జుక్కల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జయరామ్ కాలుకు ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు న్యాయవాది లక్ష్మణ్ రావు, కమ్మరి సాయిలు,సుంక సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

# నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ డంపూయార్డ్ పంచాయితీ.....





### తగ్గేదే లేదంటున్న అఖిలపక్షం నేతలు....

### అంబేద్కర్ గాంధీజీ లకు వినతి పత్రాల అందజేత

### పోలీసుల పహారాల్లో నల్లవల్లి కొత్తపల్లి

### గుమ్మడిదల ప్యారా నగర్...




**సత్యమేవ జయతే – గుమ్మడిదల**మండలంలోని నల్లవల్లి పంచాయితీ ప్యారనగర్ లో డంపింగ్ యార్డ్ పనులు వెంటనే నిలిపివేయాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి, గుమ్మడిదల మండలం బిఆర్ఎస్ బిజెపి శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తూ జిల్లా డిఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు మండల వ్యాప్తంగా విద్యాసంస్థలు వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగా బంద్ ప్రకటించారు ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ప్రజా పాలన పేరుతో పచ్చని వాతావరణాన్ని డంపింగ్ యార్డ్ పేరుతో కలుషితం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టి రేపటి భవిష్యత్తు తరానికి మార్గం లేకుంట చేస్తున్నారని బిఆర్ఎస్,బిజెపి, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు మండల కేంద్రంలో ని అంబేద్కర్ గాంధీజీ విగ్రహాలకు వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. కొత్తపల్లి,నల్లవల్లి,మంబాపూర్, గుమ్మడిదల యువకులు టవర్లు వాటర్ ట్యాంక్ లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు వెంటనే ప్యారనగర్ లో డంపింగ్ యార్డ్ పనులు నిలిపివేయాలని,పచ్చటి పొలాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చెయ్యోదని, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్ సింధు ఆదర్శ రెడ్డి కోలన్ బాల్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్ నర్సంపల్లి రాజిరెడ్డి పలుగు గోవర్ధన్ రెడ్డి టిపిసిసి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ శ్రీనివాస్ ముదిరాజ్ దోమడు శంకర్ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి క్షణం పట్టా బద్రుల కోసం - ప్రతి అడుగు వారి సంక్షేమం కోసం

## మెతుకు సీమ ప్రతినిధితో యమ్ యల్ సి అభ్యర్ధి - లంటు చంద్రశేఖర్ ముఖాముఖి





**1. మెతుకు సీమ ప్రతినిధి : లంటు చంద్రశేఖర్ అంటే ఎవరు ? అయన బాల్యం స్థితి గతులు ఏమిటీ ?**

**యమ్ యల్ సి అభ్యర్థి :** చంద్రశేఖర్ తల్లి వెంకటమ్మ , తండ్రి సోమయ్య, మాది సామాన్యమైన రైతు కుటుంబం. నా చదువు మొత్తం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో కొనసాగించాను. ఉస్మానియా యూనివర్సిటీ నుండి బీకామ్, ఎల్ ఎల్ బి డిగ్రీ పట్టా పొందాను. ఎం. బి. ఏ పట్టా జె. ఎన్. టి. యు యూనివర్సిటీ నుండి విద్యాభ్యాసం కొనసాగించాను. చిన్నతనం నుండే స్టూడెంట్ ఆర్గనేషన్లో పని చేయడంతో అభ్యుదయ భావాల వైపు ఆకర్షితులైయ్యను.

**2. మెతుకు సీమ ప్రతినిధి : యమ్ యల్ సి గా ఎందుకు పోటీ చేయాలనుకుంటున్నారు ?**

**యమ్ యల్ సి అభ్యర్థి :** గతంలో నేను ఇతర రాజకీయ పార్టీలో పని చేశాను. రాజకీయంలో డబ్బులున్నోనికి తప్ప, తెలివి ఇన్నోడికి అవకాశాలు లేవు . ప్రస్తుతం వస్తున్న ఎమ్మెల్సి నాయకులు కార్పోరేటిక్ కాలేజీల యజమాన్యాల, రాజకీయ నాయకుల తొత్తులు. వారు పట్టా బద్రులకు ఎలాంటి మేలు చేయడం లేదు. కావున నేను చాలా కష్ట పడి చదివి పట్టభద్రునయ్యాను. కాబట్టి ఇతర పట్టభద్రులు ఉన్నతమైన చదువులు చదివి ప్రైవేట్ కంపెనీలలో కాంట్రాక్టు లేబర్లు గా పని చేస్తున్నారు. ఇదంతా చూసి మనస్తాపానికి గురైయ్యాను, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో గత పాలకులు, ప్రస్తుత పాలకులు విఫలమయ్యారు. నిరుద్యోగ భృతి లేదు, ఉద్యోగ అవకాశాలు లేదు, డిగ్రీలు పాసైన విద్యార్థులకు సరైన ఉద్యోగ నియామకాలు లేవు. సమాజంలో గ్రాడ్యుయేట్స్ గొప్ప ఆత్మ గౌరవం ఉంది. కానీ నేటి పాలకులు దానిని విస్మరితున్నారు. అందువల్ల స్వయాన నేనే గ్రాడ్యుయెట్ యమ్ యల్ సి ఎన్నికలలో పోటీ చేయాలనుకుంటున్నాను.

**3. మెతుకు సీమ ప్రతినిధి : ఎక్కడ నుండి పోటీ చేస్తున్నారు ?**

**యమ్ యల్ సి అభ్యర్థి :** ఉమ్మడి మెదక్, నిజామాబాదు , ఆదిలాబాద్, కరీంనగర్ నియోజక వర్గ పట్టా బద్రుల ఎమ్మెల్సి అభ్యర్థిగా, సామజిక కార్యకర్తగా , న్యాయవాదిగా మరియు తెలంగాణ సోషల్ ఫోరమ్ (టీ ఎస్ ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులుగా, నిరుద్యోగ యువజన సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా బరిలో ఉంటున్నాను.

**4. మెతుకు సీమ ప్రతినిధి : పోటీ తప్పని సరా ? ఇతర రాజకీయ నాయకులు విరమించుకోమంటే విరమించునే పరిస్థితి ఉందా ?**

**యమ్ యల్ సి అభ్యర్థి :** పోటీ తప్పని సరి, విరముంచుకునే పరిస్థితి లేదు. ఇప్పటి కే నా కార్యచరణ ఉమ్మడి మెదక్, నిజామాబాదు , ఆదిలాబాద్, కరీంనగర్ నియోజక వర్గలలో కొనసాగుతూనే ఉంది. కాలేజీలలో గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు చేయించడం జరుగుతుంది. ఇతర నిరుద్యోగుల సమస్యలను తెలుసు కోవడం జరుగుతుంది.

**5. మెతుకు సీమ ప్రతినిధి : గెలిస్తే నువ్వు నిరుద్యోగుల సమస్యలు ఏ విధంగా పరిష్కరిస్తావు ?**

**యమ్ యల్ సి అభ్యర్థి :** కౌన్సిల్లో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ కోసం కృషి చేస్తా, పట్టా బద్రులకు, టీచర్స్ కు, అద్వకేట్లకు, జర్నలిస్టులకు గౌరవ వేతనాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటా, అదే విధంగా 10 లక్షల వరకు హెల్త్ బెనిఫిట్స్ , నిరుద్యోగ భృతి ఇతర మౌలిక సమస్యలపై పని చేస్తాను.

ఎడిటోరియల్

# మహిళా జడ్జికే వేధింపులు!

"బతకాలని లేదు, గత ఏడాదిన్నరగా నన్ను జీవచ్ఛవంగా, నడిచే కళేబరంగా మార్చేశారు. ఆత్మ లేని, ప్రాణం లేని ఈ శరీరాన్ని మోయడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. నా జీవితం నిష్ప్రయోజనం, గౌరవప్రదంగా బతుకును అంతం చేసుకోడానికి అనుమతించండి" -ఈ మాటలు ఏ సాధారణ అభాగ్య మహిళవో కావు. ఒక మహిళా సివిల్ జడ్జివి. తనను లైంగికంగా వేధిస్తున్న తన పై అధికారి అయిన ఒక జిల్లా జడ్జి గురించి భారత ప్రధాన న్యాయమూర్తికి ఆమె రాసుకొన్న లేఖలోని మాటలు ఇవి. మగానుభావుల చేతుల్లో వేధింపులకు, అత్యాచారాలకు గురయ్యే అభాగినులు ఎంతో మందికి న్యాయం చేసే ఆమె తన విషయంలో ఎంతకీ న్యాయం దొరక్కపోడంతో స్వయంగా తానే నేరుగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) ని ఆశ్రయించారు. సిజెఐకి ఆమె రాసుకొన్న లేఖ గతవారం వైరల్ అయ్యింది. ఆమె ఉత్తరప్రదేశ్ బందా జిల్లాలో సివిల్ జడ్జిగా పని చేస్తున్నారు. తన ఫిర్యాదుపై విచారణ మొదలు కావడానికి ఆరు మాసాల కాలం పట్టిందని, వేలాది ఇ మెయిల్స్ సంధించవలసి వచ్చిందని ఆమె మొరపెట్టుకొన్నారు. విచారణలో సాక్షులు తనను వేధిస్తున్న జిల్లా జడ్జి కింద పని చేస్తున్నవారేనని, వారు తమపై అధికారికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పే అవకాశం లేదని అటువంటప్పుడు ఆ విచారణ నవ్వులాటగానే ముగిసిపోతుందని ఆమె వాపోయారు. ఆమె లేఖను పరిగణనలోకి తీసుకొన్న సిజెఐ అలహాబాద్ హై కోర్టు నుంచి వివరాలు కోరారు. ఆ మగ మహా జిల్లా జడ్జి గారు వృత్తిపరమైన విషయాలు తనతో మాట్లాడడానికి రాత్రి పూట తన ఇంటికి రావాలని తనను ఆదేశించేవారట. మహిళా సాధికారత, వారు ఉన్నత పదవులు అందుకోడం ద్వారా సిద్ధించేది కాదని అర్ధమవుతుంది. అది వారిపై వేధింపులను, కామ కోరలు వారిని బాధించడాన్ని అరికట్టడం లేదన్న మాట. మహిళల పై అకృత్యాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించడానికి ఉద్దేశించిన చట్టాలు అనేకం ఉన్నాయి. శిక్షలు కూడా పడుతున్నాయి.కాని ఈ దారుణ నేరాలు తగ్గడం లేదు. 1992 లో రాజస్థాన్‌లో మహిళా అభివృద్ధి ప్రాజెక్టులో పని చేస్తున్న సోషల్ వర్కర్ ఒకామె ఏడాది ఈడు ఆడపిల్ల పెళ్లిని ఆపడానికి ప్రయత్నించగా ఐదుగురు దుర్మార్గులు ఆమె పై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసును విచారించిన సుప్రీం కోర్టు పని స్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు శిక్షలు వేయడానికి తగిన చట్టాలు లేవని అభిప్రాయ పడింది. అందువల్ల ఈ కేసుల్లో న్యాయస్థానాలు చర్యలు గైకొనడానికి మార్గదర్శకాలను విశాఖ గైడ్‌లైన్స్ పేరిట 1997లో రూపొందించింది. ప్రత్యేక చట్టం అవతరించే వరకు, అన్ని పని స్థలాల్లో వాటిని పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. పని స్థలాల్లో లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, న్యాయం అందజేత చట్టం 2013లో వచ్చింది. అది రూపొంది పదేళ్లు దాటిపోయినా ఈ నేరాలు ఆగడం లేదు. కార్యాలయాల్లో లైంగిక వేధింపుల కేసులు 2021-22 ఆర్ధిక సంవత్సరంలో 27 శాతం పెరిగాయి.బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో నమోదైన 100 కంపెనీల్లో జరిపిన సర్వేలో ఇది వెల్లడైంది. మహిళా ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేయడానికి అవకాశం కల్పించినప్పుడు ఈ దారుణాలు తగ్గు ముఖం పట్టి తిరిగి వారు ఆఫీసులకు వచ్చిన తర్వాత పూర్వం లాగానే పేట్రేగినట్టు బయటపడింది. మహిళలను చదవనివ్వడం, ఉద్యోగాల్లో చేరనివ్వడం ఉద్దేశమే పురుషులతో సమానంగా స్వేచ్ఛను, సాధికారతను పొంది రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను సంపూర్ణంగా అనుభవించేలా చేయడం అయినప్పుడు ఇంటి నుంచి పని చేయించడంలో ప్రయోజనం శూన్యం. అనేక మంది చైతన్యవంతులైన, విద్యావంతులైన మహిళలు తాము పని చేసిన చోట తమ బాస్‌లు, సహ పురుషోద్యోగుల నుంచి ఎదుర్కొన్న లైంగిక వేధింపులను బయటపెట్టి 'మీటూ' ఉద్యమాన్ని నడిపారు.అయినా ఈ మగ పశువులకు బుద్ధి రాలేదు. మార్పు సంభవించలేదు. మన సనాతన జీవన శైలి, విశ్వాసాలు మతపరమైన లింగ సంబంధాలు, మగాధిపత్యాన్ని బోధిస్తున్నాయి. స్త్రీ మీద పురుషుడి దౌర్జన్యాన్ని సుస్థిరం చేస్తున్నాయి. ఈ మనస్తత్వం మెజారిటీ పురుషుల్లోనే కాదు స్త్రీలలోనూ నాటుకుపోయింది. దీనిని తొలగించడానికి మౌలికమైన కృషి జరగాలి. దురదృష్టం కొద్దీ ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్న శక్తులు స్త్రీ పురుషుల మధ్య సమానత్వాన్ని కాక అసమానతనే సమర్ధిస్తున్నాయి. మహిళ చదువుకోకుండా, ఉద్యోగాలు చేయకుండా గృహ బానిసగానే కొనసాగాలని కోరుకొంటున్నాయి. ప్రస్తుత సమతా రాజ్యాంగానికి బదులు, మను రాజ్యాన్ని స్థాపింప జూస్తున్నాయి. అందు చేత మహిళ తన స్వాతంత్ర్యం కోసం, ఆత్మ గౌరవం కోసం మరింత సునిశిత పోరాటానికి సిద్ధం కావలసి ఉంది. అభ్యుదయ, విప్లవ శక్తులు ఆమెకు అండగా నిలబడవలసి ఉంది.

# కశ్మీరులో ఎవరైనా భూమి కొనవచ్చా!



రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ద్వారా జమ్మూకశ్మీరు రాష్ట్రానికి కల్పించిన ప్రత్యేక హోదా, ఆర్టికల్ 35ఎ రద్దును సుప్రీం కోర్టు సమర్ధించింది. డిసెంబరు పన్నెండవ తేదీన ఇచ్చిన తీర్పు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యకు ఆమోదం తెలిపింది. అది తాత్కాలికమే గనుక రద్దు సబబే అన్నది. తీర్పు ఇచ్చిన కోర్టు, న్యాయమూర్తులకు దురుద్దేశాలను ఆపాదించకూడదు. తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు ఉంది గనుక ఆ మేరకు అనేక మంది అనుకూలంగా, వ్యతిరేకంగానూ స్పందిస్తున్నారు. భిన్న అభిప్రాయం చెప్పడం దేశద్రోహం లేదా ఉన్నత న్యాయస్థానాన్ని ధిక్కరించడం కాదు. ఈ తీర్పుతో రాష్ట్రంలోని ఒక తరగతి జనం సంతోషించరు అని కశ్మీరు మాజీ రాజు హరిసింగ్ కుమారుడు, కేంద్ర మంత్రిగా పని చేసిన కాంగ్రెస్ నేత కరణ్ సింగ్ స్పందించారు. తీర్పుతో ఆశాభంగం చెందాం తప్ప నిరుత్సాహపడటం లేదని మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా చెప్పారు. కాంగ్రెస్ నుంచి వెలుపలికి వచ్చి బిజెపికి దగ్గరగా ఉంటున్న గులాం నబీ అజాద్ కూడా ఆశాభంగం చెందినట్లు ప్రకటించారు. తీర్పు వెలువరిస్తున్న సందర్భంగా కశ్మీరు లోయలో ఆర్టికల్ రద్దును వ్యతిరేకించిన రాజకీయ పార్టీలకు చెందిన వారిని పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. ఆ వార్తలను సహజంగానే ప్రభుత్వం కొట్టిపడవేసింది. కోర్టు తీర్పును ఆమోదించడం తప్పనిసరి అంటూ దీనికి వ్యతిరేకంగా అనవసరంగా గోడకేసి తలలను కొట్టుకోవాల్సిన పని లేదు. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు శక్తిని సమీకరించుకోవాలని కరణ్ సింగ్ సలహా ఇచ్చారు.ఆర్టికల్ 370 వలన దేశంలోని ఇతర ప్రాంతాల వారెవరూ అక్కడ ఉండటానికి, భూములు కొనుక్కొనేందుకు అవకాశం లేదని, కశ్మీరు వేరే దేశం అన్నట్లుగా ఉందని రకరకాల ప్రచారాలు చేశారు. కాళిదాసు కవిత్వానికి తమ పైత్యాలను జోడించారు. కశ్మీరుకు ప్రత్యేక హోదా తొలగించిన గత నాలుగున్నర సంవత్సరాలలో జరిగిందేమిటి? వాటిలో కొన్నింటిని చూద్దాం. ఆర్టికల్ 370 రద్దు చేసిన తరువాత 'నూతన కశ్మీరు' ఎంతో అభివృద్ధి చెందిందని ప్రచారం చేస్తున్నారు. 201819 కశ్మీరు రాష్ట్ర ఆర్ధిక సర్వే నివేదిక ప్రకారం మానవాభివృద్ధి రంగాల్లో గుజరాత్ కంటే ముందున్నట్లు పేర్కొన్నారు. అంటే ఇప్పుడు ఇంకా జరిగిందని చెబుతున్నట్లా? 2019 జూన్‌లో ఎకనమిక్ టైమ్స్ ప్రచురించిన వార్త ప్రకారం 1529 సంవత్సరాల వారిలో నిరుద్యోగం 15.89 శాతం ఉంది. రాష్ట్రాన్ని కేంద్రం స్వాధీనం చేసుకున్న తరువాత 2020లో 17.8% ఉన్నట్లు లేబర్ సర్వేలో తేలింది.ఇక తాజా సమాచారం ప్రకారం 18.3% ఉందని కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ పార్లమెంటులో చెప్పినట్లు హిందూస్తాన్ టైమ్స్ పత్రిక 2023 జూలై 26న ప్రచురించింది. కేంద్ర పాలనలో సాధారణ పరిస్థితి ఏర్పడిందని, ఉపాధి పెరిగిందని చేస్తున్న ప్రచారానికి పొంతన కనిపించటంలేదు.ఉగ్రవాదులు చెలరేగుతూనే వున్నారు. ఆ కారణంగానే రాష్ట్ర ప్రతిపత్తిని ఇంకా పునరుద్ధరించలేదు. ఆర్టికల్ 370కు అనుబంధంగా రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా 1954 లో రాజ్యాంగానికి ఆర్టికల్ 35ఎ తోడైంది. అనేక రాష్ట్రాలలో కల్పించిన మాదిరి కశ్మీరులో వున్న శాశ్వత నివాసులకు కొన్ని ప్రత్యేక అవకాశాలు, హక్కులను ఇది కల్పించింది. రాష్ట్రం వెలుపల ఉన్న వారికి స్థిర ఆస్తులను కొనుగోలు చేసేందుకు అవకాశం లేదు. ఎవరు శాశ్వత నివాసులన్న నిర్వచనాన్ని మూడింట రెండువంతుల మెజారిటీతో రాష్ట్ర అసెంబ్లీ మాత్రమే మార్చగలదు. ఈ ఆర్టికల్ వలన దేశంలోని ఇతరులు కశ్మీరులో రెండవ తరగతి పౌరులుగా పరిగణించబడుతున్నట్లు, ఇది పౌరుల మౌలిక హక్కులకే విరుద్ధం అని రాష్ట్రం వెలుపలి వారిని వివాహం చేసుకున్న కశ్మీరీ మహిళకు జన్మించిన సంతానానికి కూడా ఆస్తిహక్కు ఉండదని ఇది వివక్ష కాదా అని కొందరు భాష్యం చెప్పారు.

నిజానికి కశ్మీరు శాశ్వత నివాసుల గురించి 1927లోనే నాటి రాజు హరిసింగ్ ఉత్తర్వులు జారీచేశారు. విలీనం సందర్భంగా వాటికి హామీ ఇచ్చినందున రాజ్యాంగంలో పొందుపరచినట్లు సమర్ధకులు చెబుతున్నారు. కొన్ని ప్రత్యేక హక్కులు మరికొన్ని ఇతర రాష్ట్రాలలో కూడా ఉన్నాయని వాటి సంగతేమిటని ప్రశ్నిస్తున్నారు. తాజాగా సవరించిన దాని ప్రకారం కశ్మీరులో స్థానికత నిర్ధారణకు నిబంధనలు ఇలా ఉన్నాయి. పదిహేను సంవత్సరాలు కశ్మీరులో నివసించిన వారు, రాష్ట్రంలో ఏడు సంవత్సరాల పాటు చదివి పది లేదా పన్నెండవ తరగతి పరీక్షకు హాజరైన వారు వలస వచ్చినట్లు పునరావాస, సహాయ కమిషనర్ వద్ద నమోదు చేయించుకున్నవారు, పదేండ్లకు పైగా కశ్మీరులో పని చేసిన ఆలిండియా సర్వీసు అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థలు, బాంకులు, పరిశోధనా సంస్థలు, చట్టబద్ధ ఇతర సంస్థలలో వారు పని చేసినా స్థానికులుగా పరిగణించబడతారు.అలాంటి వారి పిల్లలు రాష్ట్రం వెలుపల ఉపాధి, వాణిజ్యం వంటి వాటి కోసం ఉంటే వారినీ స్థానికులుగా పరిగణిస్తారు. ఒకే దేశం, పౌరులంతా సమానమే అని చెప్పినప్పటికీ కొన్ని రాష్ట్రాలలో వెలుపలి వారు భూములు కొనేందుకు వీలు లేదు. జమ్మూకశ్మీరులో నిబంధనలు సడలించినప్పటికీ భూముల కొనుగోలు మినహాయింపు అది పరిశ్రమలకే తప్ప ఎవరుబడితే వారు కొనుగోలు చేసేందుకు కాదని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా చెప్పారు. సవరించిన కశ్మీరు రెవెన్యూ చట్టం ప్రకారం వ్యవసాయదారులు కాని వారు సాగు భూమి కొనుగోలు చేసేందుకు లేదు. ఎవరు వ్యవసాయదారు అంటే స్వంతంగా చేసే వారు అని స్పష్టం చేశారు. ఎవరు కొనుగోలుకు అర్హులో నిర్ణయించాల్సి ఉంది. తిరిగి రాష్ట్రంగా ఏర్పడిన తరువాత ఏర్పడే ప్రభుత్వం తలచుకుంటే ఆంక్షలను తిరిగి ప్రవేశపెట్టవచ్చు. రాజ్యాంగంలో ఆర్టికల్ 371 ప్రకారం అనేక రాష్ట్రాలలో ప్రత్యేక హక్కులను కల్పించారు.ఇరవై సంవత్సరాలకు పైగా నివాసం ఉన్నవారే హిమాచల్ ప్రదేశ్‌లో ఎక్కడైనా భూమి కొనుగోలుకు అర్హులు. ఎవరైనా నిజమైన స్థానికుడిని హిమాచలీ కాని మహిళ వివాహం చేసుకుంటే అలాంటి వారికి మినహాయింపు ఉంటుంది. స్థానికులైనా వ్యవసాయదారులు కాని వారు సాగు భూములు కొనడానికి లేదు. నివాసానికి కొనుగోలు చేయాలన్నా అనుమతి తీసుకోవాల్సి ఉంటుం ది. వ్యవసాయేతర భూమిని వెలుపలి వారు కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ అనుమతి అవసరం. జలవిద్యుత్ ప్రాజెక్టులకు పెట్టుబడిదారులు భూమి కొనుగోలు చేయవచ్చు. నాగాలాండ్‌లో ఆర్టికల్ 371ఎ ప్రకారం అక్కడి భూముల బదిలీ, యాజమాన్య హక్కులపై కేంద్రం కూడా చట్టాలు చేయడానికి లేదు. భూమి పుత్రులు తప్ప ఇతరులు భూమికొనే అవకాశం లేదు.

సిక్కింలో ఆర్టికల్ 371 ఎఫ్ ప్రకారం వెలుపలి వారు భూమి, ఆస్తులు కొనుగోలు మీద ఆంక్షలు వున్నాయి. కొన్ని మునిసిపల్ ప్రాంతాల్లో తప్ప సిక్కిం వాసులు ఆస్తి కొనుగోలు చేయవచ్చు, వారు కూడా గిరిజన ప్రాంతాల్లో కొనడానికి లేదు. అక్కడి వారికి మాత్రమే కొనే అమ్మే హక్కు ఉంటుంది. ఎవరైనా పరిశ్రమలు పెడితే వెలుపలి వారు కొనుగోలు చేయవచ్చు. అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరం, పశ్చిమ బెంగాల్లో రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలులో పేర్కొన్న స్వయం పాలిత గిరిజన ప్రాంతాల్లో ఇతరులు భూములు కొనడానికి లేదు. మిజోరంలో ఆర్టికల్ 371జి ప్రకారం గిరిజనేతర ప్రాంతాల్లో భూబదలాయింపుల్లో పరిమితులు వున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో సాంకేతికంగా, సంప్రదాయంగా స్థానిక నివాసులు కాని వారికి ఎవరికీ భూమిపై హక్కులు లేవు.

2018లో చేసిన చట్టం ప్రకారం స్థానికులకు వ్యక్తిగత ఆస్తి హక్కులు కల్పించారు. వెలుపలి వారు, గిరిజనేతరులు స్వంత ఆస్తి కలిగి ఉండడానికి లేదు. జార?ండ్, ఒడిషా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లలో గిరిజనేతరులు గిరిజనుల భూములు కొనుగోలు చేయడంపై ఆంక్షలున్నాయి. ఉత్తరాఖండ్‌లో 2003లో చేసిన చట్టం ప్రకారం వెలుపలి వారు నివాసం కోసం కేవలం 250 చదరపు మీటర్ల భూమిని మాత్రమే కొనుగోలు చేయవచ్చు. వాట్సాప్‌లో కాషాయదళాలు అనేక తప్పుడు ప్రచారాలు చేశాయి. కశ్మీరులో హిందువులు, సిక్కులు మైనారిటీలు, వారికి అక్కడ రిజర్వేషన్లు లేవు అన్నది ఒకటి. హిందూ మతం దేశంలో మైనారిటీ కాదు.రాష్ట్రాలలో ఉన్న జనాభా ప్రాతిపదికను బట్టి నిర్ణయిస్తే ఈశాన్య రాష్ట్రాలలో అనేక చోట్ల క్రైస్తవులు మెజారిటీ, కానీ అక్కడ హిందువులకు రిజర్వేషన్లు అడగలేదు.

మత ప్రాతిపదికన ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తే మా ప్రాణాలైనా ఇస్తాంగానీ అమలు జరగనివ్వం అని చెబుతున్న బిజెపి వారు కశ్మీర్‌లో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఎలా అడుగుతారు? కశ్మీరు 2005 రిజర్వేషన్ చట్ట ప్రకారం వెనుకబడిన ప్రాంతాల వారికి 20, షెడ్యూల్డ్ తరగతులకు 10, షెడ్యూల్డ్ కులాలవారికి 8, మాజీ సైనికులకు 6, వికలాంగులకు 3, వాస్తవాధీన రేఖ సమీపంలో వున్నవారికి 3, వెనుకబడిన తరగతులకు 2 శాతం వున్నాయి.వీటిని 2020లో కేంద్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా షెడ్యూల్డ్ తరగతులకు 10, షెడ్యూల్డ్ కులాలకు 8, ఇడబ్ల్యుఎస్ 10, వెనుకబడిన ప్రాంతాల వారికి 10, మాజీ సైనికులకు ఆరు, పహారీ భాష మాట్లాడే వారికి, వికలాంగులు, వాస్తవాధీన రేఖ వెంబడి ఉండే వారికి, బలహీన వర్గాల (సామాజిక కులాలు)కు నాలుగేసి శాతాల చొప్పున సవరించారు.

మొత్తం రిజర్వేషన్లు 60 శాతం ఉన్నాయి. వర్తమాన పార్లమెంటు సమావేశాల్లో వాటిని చట్టబద్ధం చేస్తూ బిల్లులను ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వం కశ్మీరులో హిందువులకు ప్రత్యేక రిజర్వేషన్లను ఎందుకు పెట్టలేదో బిజెపి వారు చెప్పగలరా?

# మత్స్యరంగాన్ని బలోపేతం చేయాలి!

గడచిన పది సంవత్సరాల టిఆర్ఎస్/ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనా కాలంలో తెలంగాణ మత్స్యరంగం గతం లో ఎన్నడూ లేని విధంగా పురోభివృద్ధిలో ప్రయాణించడం ప్రారంభించింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ అమలు జరిపిన పథకాలు ఇందుకు ఎంతో దోహదం చేశాయి. ముఖ్యంగా 2016 నుండి గడచిన 8 సంవత్సరాలుగా దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో మాత్రమే అమలు జరుపుతున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ఈ రంగం అభివృద్ధి పట్ల మత్స్యకారుల్లో విశ్వాసాన్ని కలుగజేసింది. ఇదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాతీయ సహకార ఆర్థిక సంస్థ (ఎన్‌సిడిసి) సహకారంతో సమీకరించిన వెయ్యి కోట్ల రూపాయల భారీ రుణ సదుపాయం గతం లో విస్మరణకు, తీవ్ర నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ మత్స్య రంగం సత్వర అభివృద్ధికి ఆస్కారం కల్పించింది. ఈ నిధుల తో 'సమీకృత మత్స్య అభివృద్ధి పథకం' అమలు చేయడం ద్వారా మత్స్య సహకార సంఘాలలోని సభ్యుల్లో ఆత్మవిశ్వాసాన్ని కలుగజేసింది.

అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మత్స్యరంగం అభివృద్ధికి అవసరమైన మరికొన్ని చర్యలను కూడా తీసుకున్నది. ఇందులో భాగంగా మత్స్య సహకార సంఘాల ఏర్పాటు, ఆ సంఘాలలో సభ్యత్వానికి సంబంధించిన నిబంధనలను సరళీకృతం చేసింది. గ్రామ పంచాయితీ చెరువులను వేలం వేసే విధానాన్ని రద్దు పరచి ఆ చెరువులపై హక్కులను మత్స్యశాఖకు బదిలీ చేయడం ద్వారా స్థానిక మత్స్య సహకార సంఘాలకు ఆ చెరువులలో చేపలను పెంచుకునే సదుపాయం కల్పించింది. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికలు తీయడంతో నీటి నిలువ సామర్థ్యం పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు, దానికి అనుబంధంగా నిర్మించిన జలాశయాల నుండి నీటిని ఎత్తిపోసి చెరువులను నింపడం చేపల పెంపకానికి మరింత దోహదం చేసింది. గతంలో సంవత్సరంలో కేవలం వేసవి కాలంలో మాత్రమే చేపల వేటను కొనసాగించిన సాంప్రదాయం నుండి ఏడాది పొడవునా చేపలు పట్టుకోడానికి మత్స్యకారులకు సౌకర్యం సమకూరింది.పర్యవసానంగా మత్స్యకారుల ఆదాయాలు పెరిగి తెలంగాణ మత్స్యరంగం మీద మత్స్యకార కులాలకు సంబంధించిన కుటుంబాలలో కొత్త ఆశలు చిగురించాయి. తెలంగాణ మత్స్యరంగం యువతకు ఒక ఉపాధి వనరుగా రూపాంతరం చెందింది. ఫలితంగా స్థానిక మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వానికి పోటీ పెరిగింది. ఫిషరీస్ సొసైటీలో సభ్యత్వం కలిగి ఉండడం సామాజికంగా ఒక గౌరవప్రదమైన స్థాయిగా మారింది.

అయితే ఈ రంగం అభివృద్ధికి మౌలిక వనరులను సమకూర్చడం మత్స్యకారుల్లో విశ్వాసాన్ని నింపడం తదితర పరిమితమైన అంశాలపై మాత్రమే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి నిలపడం వల్ల ఈ రంగాన్ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక సమస్యలు ఆటంకాలుగా పరిణమించాయి. ముఖ్యంగా మత్స్య రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రాణవాయువుగా ఉపయోగపడే ప్రాథమిక మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణులను ప్రదర్శించిందని అపవాదులు మూటగట్టుకున్నది. ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసుకున్న 33 జిల్లాలకు జిల్లా మత్స్య సహకార సంఘాలను నిర్మాణం చేయడం రాష్ట్రస్థాయిలో తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్యను ఫిషరీస్ ఫెడరేషన్ ఏర్పాటు చేయడం లాంటి నిర్మాణపరమైన అంశాల విషయంలో గత ప్రభుత్వం బుద్ధిపూర్వకంగానే నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. గడచిన 9 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ పాలనా కాలంలో ఇందుకు సంబంధించిన ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి పలు మత్స్య సహకార సంఘాల నాయకులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన తర్వాత మాత్రమే తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పడిన జిల్లాలలో 'జిల్లా మత్స్య సహకార సంఘాల' ఏర్పాటు, ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను గత ప్రభుత్వం ప్రారంభించింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల సందర్భంలోనే ఆయన మత్స్యరంగం భవిష్యత్తు మీద సుదీర్ఘంగా అసెంబ్లీ వేదిక మీద ప్రసంగించారు. కానీ ఆయన చెప్పినట్లుగా మత్స్య శాఖను ప్రక్షాళన చేసి బలోపేతం చేసే పని ఇంత వరకు కనీసం ప్రారంభం కూడా కాలేదు. చేపల మార్కెటింగ్‌లోను, చెరువుల నిర్వహణలోనూ దళారుల పాత్రను సమూలంగా నిర్మూలిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానం కూడా ఇంతవరకు నెరవేరలేదు.

తెలంగాణ మత్స్యరంగం సర్వతో ముఖాభివృద్ధికి 'ఫిషరీస్ కార్పొరేషన్'ను ఏర్పాటు చేసి ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న ఆధునిక విధానాలను ఆక్వా కల్చర్ రంగంలో అమలులోకి తెస్తామని కెసిఆర్ ఇచ్చిన వాగ్దానం కూడా పదేళ్లు కావస్తున్న అమలుజరగలేదు. ముఖ్యమంత్రి మానస పుత్రికగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు జరిపిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంలోను, రూ. 1000 కోట్ల భారీ నిధులతో అమలు జరిపిన 'సమీకృత మత్స్య అభివృద్ధి పథకం' అమలులోను వెలుగులోకి వచ్చిన ఆరోపణలు, విమర్శలను గత ప్రభుత్వం కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఫలితంగా ఉచిత చేప పిల్లల పంపిణీలో కాంట్రాక్టర్ల చేతివాటం, చెరువుల నిర్వహణలోనూ చేపల మార్కెటింగ్‌లోను మధ్య దళారుల గుత్తాధిపత్యం నిర్నిరోధంగా కొనసాగుతున్నది.

ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా పరిపాలన బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తెలంగాణ మత్స్య రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ఒక సవాలుగా మారుతుంది అనడంలో సందేహం లేదు. తెలంగాణ మత్స్య రంగంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తాను నిర్దేశించుకున్న మార్పులను, చేర్పులను తీసుకురావాలనుకుంటే ముందుగా ఆ రంగంలోని భౌతిక పరిస్థితులను మార్చుకోవాలి. ముఖ్యంగా పీకలలోతు దాకా అవినీతిలో కూరుకుపోయిన మత్స్య శాఖ అధికార వర్గంలో పైనుండి క్రింది స్థాయి వరకు సమూల ప్రక్షాళన నిర్వహించడం అత్యవసరం. కొత్తగా ఏర్పడిన 23 జిల్లాలకు జిల్లా మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేసే ప్రక్రియ ఇప్పటికే కొంత వరకు పూర్తయింది. సహకార చట్టాన్ని అనుసరించి ప్రజాస్వామిక పద్ధతిలో ఆ సంఘాలకు సత్వరమే ఎన్నికలు నిర్వహించి జిల్లా స్థాయిలో 'జిల్లా మత్స్య సహకార సంఘాల' ను రాష్ట్రస్థాయిలో 'మత్స్య సహకార సంఘాల సమాఖ్య' (ఫిషరీస్ ఫెడరేషన్)ను ఏర్పాటు చేసుకోవాలి. మత్స్య సహకార సంఘాల నిర్వహణలో మత్స్యశాఖ ప్రమేయాన్ని పూర్తిస్థాయిలో తగ్గించి గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మత్స్య సహకార సంఘాలన్నీ సహకార చట్టం స్ఫూర్తితో, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

మత్స్యకారుల ఆర్థిక స్వావలంబనకు ఇతోధికంగా దోహదపడుతున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం నిర్వహణలో మత్స్య శాఖ ప్రమేయాన్ని తొలగించి 'ఫిషరీస్ ఫెడరేషన్' ఆధ్వర్యంలోనే ఆ పథకాన్ని అమలు జరపాలి. ఫిషరీస్ ఫెడరేషన్‌కు సమాంతరంగా 'ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్'నో ఏర్పాటు చేసి ఈ రెండు వ్యవస్థలను సమన్వయం చేసే బాధ్యతలను మత్స్య శాఖకు అప్పగించాలి. కేంద్ర ప్రభుత్వంలో మాదిరిగా రాష్ట్ర స్థాయిలోనూ మత్స్యశాఖకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి సత్వర నిర్ణయాలకు, వేగవంతమైన అభివృద్ధికి అవకాశాలు కల్పించాలి. మత్స్యశాఖ కమిషనర్‌నే ఫిషరీస్ ఫెడరేషన్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించుకునే సాంప్రదాయాన్ని రద్దు పరచి ఫెడరేషన్‌కు ప్రత్యేకంగా ఒక ఉన్నతాధికారిని నియమించుకోవాలి. ప్రభు త్వం సరఫరా చేస్తున్న ఉచిత చేప పిల్లల ద్వారా ఉత్పత్తి అయిన మత్స్య సంపాదన ఫిషరీస్ ఫెడరేషన్ ప్రమేయంతో తిరిగి సేకరించుకునే వెసులుబాటును (బై-బ్యాక్ విధానం) కల్పించడం ద్వారా మత్స్యకారులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటుగా, చేపల మార్కెటింగ్‌లో మధ్య దళారీల ప్రమేయం కూడా రద్దు అవుతుంది. ఈ విధానంలో మత్స్య సహకార మార్కెటింగ్ సొసైటీలకు, మహిళా మత్స్య సహకార సంఘాలకు కూడా పనితో పాటు ఆదాయం కూడా చేకూరుతుంది. ప్రభుత్వ మత్స్య శాఖలో ఇప్పుడు కొనసాగుతున్న బ్రిటిష్ కాలం నాటి పాలనా విధానాన్ని మార్చివేసి అధికార వికేంద్రీకరణ పద్ధతుల ద్వారా ఉద్యోగ వర్గాల్లో బాధ్యతలను నిర్దేశించాలి. ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా అమలులోకి వచ్చిన 'ఆక్వా కల్చర్' పద్ధతులను తెలంగాణలోని జలాశయాలు, ఇతర భారీ, మధ్యతరహా జలవనరులలో ప్రవేశపెట్టి చేపల సంరక్షణలో, ఉత్పత్తిలో ప్రపంచ వ్యాప్తంగా అమలులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయాలి.తద్వారా మత్స్య రంగంలో ఉత్పత్తి ఉత్పాదకతలను జాతీయ సగటుకు పెంచుకోవడం ద్వారా మత్స్యకారుల ఆదాయాల్లో గణనీయమైన వృద్ధిరేటును సాధించడానికి అవకాశాలు ఏర్పడతాయి. సాంప్రదాయ మత్స్యకారులు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే రీతిలో వారికి నిరంతరం శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలి. చేపల ఉత్పత్తికి అనుబంధంగా ఫిష్ ప్రాసెసింగ్, వాల్యూ ఆడిషన్, చేపల ఉత్పత్తుల తయారీ, విదేశాలకు చేపల ఎగుమతులు, తదితర కార్యకలాపాలను విస్తృతపరిచి, రాష్ట్రంలోని మత్స్యకార కులాలకు చెందిన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.


సత్యమేవ జయతే



# వర్షాకాలం రాకముందే ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను చుట్టేసిరండి..!







వర్షాకాలంలో ప్రయాణాలు చేయడం ఇష్టంలేని వారు అంతకుముందే ఈ అరుదైన ఆఫ్‌బీట్ డెస్టినేషన్లకు వెళ్లడానికి ట్రై చేయండి. ఇవి పశ్చిమ కనుమల్లో ఉండే అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు.

అమెజాన్‌లో తక్కువ ధరకే స్మార్ట్ స్క్రీన్, గొప్ప పెర్ఫార్మన్స్ చూపే టాప్ క్వాలిటీ టాబ్లెట్స్‌ను సొంతం చేసుకోండి

కొంత మంది పర్యాటకులు కొద్దిపాటి వర్షపాతం కనిపించినా తమ ప్రయాణ ఏర్పాట్లను పూర్తిగా రద్దు చేసుకుంటారు. అది వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా నిజమనే చెప్పాలి. వర్షాకాల ప్రయాణం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిసినా కొందరు బయటకు వెళ్లలేరు. అయితే, అలాంటి ప్రయాణికులు వర్షాకాలం ప్రారంభమవ్వడానికి ముందే పశ్చిమ కనుమల్లోని ఈ ఆఫ్‌బీట్ ప్రదేశాలను సందర్శించి రండి. ఎందుకంటే వర్షాకాలంలో ఆ ప్రదేశాలు ఎక్కువకాలం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉండటంతో అంతకన్నా ముందే ఓ ట్రిప్ ప్లాన్ చేయడం మంచిది. మరోవైపు ప్రస్తుత సమయంలో ప్రకృతి కూడా కొత్త అందాలతో నిండి ఉంటుంది కాబట్టి ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవచ్చు.

**అగుంబే, కర్ణాటక..**

కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో ఉండే అగుంబే అనే పర్యాటక ప్రదేశాన్ని దక్షిణ భారతదేశంలోని చిరపుంజీ అని పిలుస్తారు. ప్రస్తుతానికి రుతుపవనాలు చాలా దూరంగా ఉండటంతో వర్షం గురించి ఆలోచించే ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదు. ఎంచక్కా ఫ్యామిలీతో విహరించి అక్కడి అరణ్య ప్రాంతాన్ని, చుట్టుపక్కల గ్రామాలను సందర్శించవచ్చు. ఈ ప్రదేశం గొప్ప ప్రకృతి అందాలు, సాంస్కృతిక అనుభవాలను కలిగి ఉంది. దీంతో వేసవిలో అక్కడ విహరించడానికి అద్భుతంగా ఉంటుంది.

**వట్టకనల్, తమిళనాడు..**

తమిళనాడులోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాల్లో కొడైకెనాల్ ఒకటి. దానికి సమీపంలోనే ఉంటుంది ఈ వట్టకనల్ అనే మరో అందమైన ప్రదేశం. అక్కడి పరిసరాలన్నీ చాలా ఆహ్లాదకరంగా, అద్భుతంగా, అందంగా ఉండటంతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంలా అనిపిస్తుంది. చుట్టూ కొండలు, లోయలు, పచ్చిక బయళ్లు పర్యాటకుల మనసును హత్తుకునేలా ఉంటాయి. అక్కడ అద్భుతమైన హోమ్‌స్టేల సౌకర్యం కూడా అందుబాటులో ఉండటంతో ఎలాంటి బెరుకు లేకుండా హాలిడేని ప్లాన్ చేయొచ్చు.

**పొన్ముడి, కేరళ..**

కేరళలోని తిరువనంతపురం సమీపంలో ఉండే అందమైన హిల్‌స్టేషన్ పోన్ముడి. అక్కడ పొగమంచుతో కనిపించే అందమైన కొండలు, ఆశ్చర్యం కలిగించే ప్రకృతి దృశ్యాలు పర్యాటకులకు కనువిందు చేస్తాయి. అలాగే అన్యదేశ సీతాకోకచిలుకలతో సహా పెద్ద మొత్తంలో అరుదైన వృక్ష, జంతుజాలం కూడా అలరిస్తాయి. ఏడాది పొడవునా అక్కడి ఉష్ణోగ్రతలు కూడా సాధారణంగా ఉండటంతో వేసవి టూరిస్ట్ స్పాట్‌గానూ పనికొస్తుంది. అలాగే కల్లార్ నది అందాలు, మీన్‌ముట్టి జలపాతం సవ్వడులు గొప్ప ఆహ్లాదాన్ని పంచుతాయి.

**పొల్లాచ్చి, తమిళనాడు..**

తమిళనాడులోని కోయంబత్తూర్‌కు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండే పొల్లాచ్చి సైతం మంచి ఆఫ్‌బీట్ డెస్టినేషన్. ఇది అన్నామలై పర్వత కొండల్లో ఉండే సుందరమైన ప్రదేశం. ముఖ్యంగా అక్కడ తేయాకు తోటలతో పాటు చెరుకు, ఇతర పంటలకు ప్రసిద్ధి చెందింది. సహజంగానే ఇది వ్యవసాయ ఆధారిత ప్రదేశం కావడంతో చూడచక్కని ప్రదేశాలు ఆకట్టుకుంటాయి. కొడైకెనాల్‌ను సందర్శించే వారు తప్పక ఈ పొల్లాచ్చిని కూడా సందర్శిస్తారు. దీంతో మీరూ ఈ రెండు ప్రదేశాలను ఒకే టూర్‌లో కవర్ చేసే వీలుంటుంది.

**చోర్లా ఘాట్స్, గోవా..**

కర్ణాటక, మహారాష్ట్ర, గోవా మూడు రాష్ట్రాలు కలగలిసే అరుదైన ప్రదేశం ఈ చోర్లా ఘాట్స్. ఇది గోవా రాజధాని పనాజీకి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రకృతి ఒడిలో అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉంటుంది. సాధారణంగా గోవాకు వెళ్లేవారంతా బీచ్‌లు, అక్కడి చారిత్రక కట్టడాలనే చూసొస్తారు. ఈ చోర్లాఘాట్స్‌ను పెద్దగా పట్టించుకోరు. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో ఉండే ఈ అందమైన ప్రదేశానికి కార్ లేదా బైక్‌పై వెళ్లాలి. విశాలమైన పొలాలు, అందమైన సరస్సులు, పురాతన వంతెనల గుండా సాగే ఆ ప్రయాణం గోవా ట్రిప్‌ను మరో లెవెల్‌కు తీసుకెళుతుంది.

## పర్యాటకులను ఆకర్షిస్తున్న

# చందంపేట గుహలు..



గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!

గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

**చల్లని చందంపేట...** కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు, అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి .ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%ో% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం.దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.


**మైమరిపించే మైలారం...** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. న్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి.కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళ జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి.


## హంపీకి వెళ్లినప్పుడు ఈ ఎలుగుబంట్ల


# అభయారణ్యాన్ని మర్చిపోవద్దు..!

హంపీకి సమీపంలో ఉండే దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం గురించి తెలుసా..? బహుశా మనలో చాలా మందికి ఈ అరుదైన వన్యప్రాణి సంరక్షణ కేంద్రం గురించి తెలియకపోవచ్చు. దాని విశేషాలేంటో ఇక్కడ చదవండి.%హంపీ అంటే వెంటనే గుర్తొచ్చేది శ్రీ కృష్ణ దేవరాయల కాలం నాటి పురాతన ఆలయాలు, రాతి కట్టడాలే. దీంతో అది ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే చాలా మంది పర్యాటకులు ఈ హంపీని సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారు. అయితే, అక్కడికి వెళ్లేవారిలో కొంత మంది మాత్రమే సమీపంలోని దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. ఆ అభయారణ్యం గురించి చాలా మందికి తెలియకపోవడంతో కేవలం హంపీలోని చారిత్రక కట్టడాలను చూసి తిరిగొచ్చేస్తారు. ఒకవేళ మీరూ ఎప్పుడైనా హంపీకి వెళ్లాలనుకుంటే మీ ప్రయాణ జాబితాలో ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని చూసి రావడం మర్చిపోవద్దు.











**కొంత మందికే అది తెలుసు..**

కర్నాటకలోని బళ్లారి జిల్లాలో ఉన్న దారోజీ ఎలుగుబంట్ల అభయారణ్యం ఆసియాలోనే మొట్టమొదటి ఎలుగుబంట్ల అభయారణ్యం. అక్కడున్న రాతి కొండల్లో ఎలుగుబంట్లతో పాటు మరిన్ని వన్యప్రాణులు సైతం ఆవాసం పొందుతుంటాయి. దీంతో ఈ ప్రాంతాన్ని వన్యప్రాణి సంరక్షణా కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇది యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రసిద్ధి చెందిన హంపీ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో అక్కడికి వచ్చేవారిలో కొంత మంది ఈ ఎలుగుబంట్ల అభయారణ్యాన్ని సందర్శిస్తారు. మరికొంత మందికి అలాంటి ఒక ప్రత్యేకమైన వన్యప్రాణి అభయారణ్యం అక్కడ ఉందనే విషయం తెలియక కేవలం హంపీని మాత్రమే సందర్శించి తిరిగి వెళిపోతుంటారు.

**?అభయారణ్యం ఎలా ఉంటుందంటే..**

%ఈ అభయారణ్యం మొత్తం బండరాళ్లు, రాతి గుహలు, ఉద్గారాల్లో ఉంటుంది. దీంతో అక్కడ పెద్దగా వృక్షసంపద కనిపించదు. అయితే ఇక్కడ ఎలుగుబంట్లు, చిరుతపులులు, హైనాలు, నక్కలు, పాంగోలిన్లు వంటి వివిధ రకాల వన్యప్రాణులతో పాటు కొన్ని జాతుల పక్షులూ ఆవాసం పొందుతున్నాయి. మరోవైపు ఈ అభయారణ్యం ఏడాది పొడవునా తెరిచి ఉన్నా అక్టోబర్ నుండి మే వరకు మాత్రమే సందర్శించడానికి అనుకూలంగా ఉంటుంది.

ఆ సమయంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటంతో పాటు ఆయా వన్యప్రాణులను సైతం తేలిగ్గా చూసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, ఇక్కడ చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే సందర్శకులు ఆ అభయారణ్యానికి వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

**నియమ నిబంధనలు ఇవే..**

సందర్శకులు అభయారణ్యం లోపల ఎలాంటి తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్లరాదు.

అభయారణ్యం లోపల పెద్ద శబ్దాలు చేయడం, హారన్లు మోగించడం, పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ఏర్పాటు చేయడం వంటివి నిషేధం.

సందర్శకులు జంతువులకు ఆహారం అందివ్వడం, వాటిని రెచ్చగొట్టడం లేదా రాళ్లు విసరడం వంటివి చేయరాదు.

అభయారణ్యం లోపల పర్యాటకులు ధూమపానం, మద్యం పానం చేయడం కూడా పూర్తిగా నిషేధం.

సందర్శకులు వారి నిర్దేశిత ప్రాంతాల్లోనే ఉండాలి. అభయారణ్యం లోపల ఎళ్లవేళలా గైడ్‌ల సూచనలు తప్పక పాటించాలి.

అభయారణ్యం లోపల ఫోటోగ్రఫీ అనుమతిస్తున్నా.. ఫ్లాష్ ఉపయోగించడం మంచిది కాదు. ఫ్లాష్ లేకుండా, జంతువులకు ఇబ్బంది కలిగించకుండా ఎన్ని ఫొటోలైనా తీసుకోవచ్చు.

**అక్కడికి ఎలా చేరుకోవాలి?**

రోడ్డు మార్గంలో ఈ అభయారణ్యానికి చేరుకోవాలంటే మొదట హంపీకి వెళ్లాలి. అక్కడి నుండి 15 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. మరోవైపు హంపీ, హొస్పేట్, బళ్లారి, హుబ్లీ వంటి నగరాల నుండి ట్యాక్సీ లేదా ప్రైవేట్ వాహనాల్లో వెళ్లొచ్చు. ఒకవేళ మీరు రైలులో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీప రైల్వే స్టేషన్. అక్కడి నుండి 20 కి.మీ దూరంలో ఈ అభయారణ్యం ఉంటుంది. విమానంలో వెళ్లాలనుకుంటే హొస్పేట్ సమీపంలో ఉండే జిందాల్ విజయనగర్ విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుండి ట్యాక్సీలో వెళ్లొచ్చు. ఒకవేళ హైదరాబాద్ నుండి మీరు సొంత వాహనంలో వెళ్లాలనుకుంటే మహబూబ్‌నగర్, రాయిచూర్, సింధనూర్ మీదుగా హంపీకి వెళ్లొచ్చు. అది సుమారు 400 కి.మీ దూరం ఉంటుంది.



# గుడ్డెందుకు తినాలి?

**గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. గుడ్డు తింటే బరువు పెరుగుతుందని చాలామంది భావిస్తుంటారు. దీనికి కారణం పచ్చసొనలోని కొలెస్ట్రాలే.**

అయితే గుడ్డులో కొలెస్ట్రాల్ స్థాయులు ఎక్కువగా ఉన్నప్పటికీ.. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు అంత ఎక్కువగా ఏమీ పెరగటం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో కేలరీలు తక్కువ. పైగా చాలాసేపటి వరకు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఫలితంగా త్వరగా ఆకలి వేయదు. ఇలా ఇది పరోక్షంగా బరువు తగ్గటానికీ తోడ్పడుతుందన్నమాట. కణాల పనితీరు, వాటి ఎదుగుదల, శక్తిని అందించటంతో పాటు శరీరంలో జరిగే పలు జీవక్రియలకు అవసరమైన పోషకాలు గుడ్డుతో లభిస్తాయి. దీని పచ్చసొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించటానికి అనువుగానూ ఉంటుంది. గుడ్డులోని ల్యూటీన్ అనే యాంటీ ఆక్సిడెంటు కంటి జబ్బుల ముప్పు తగ్గటానికి తోడ్పడుతుంది. వృద్ధాప్యంలో మెదడు ఆరోగ్యంగా ఉండటానికీ ఇది దోహదం చేస్తుంది. రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షవాతం ముప్పు 12 శాతం వరకు తగ్గుతున్నట్టు ఒక పరిశోధనలో వెల్లడైంది.

# బీపీ ఉన్నట్టు ఎలా తెలుస్తుంది..?


**సైలంట్ కిల్లర్. రక్తపోటు (బ్లడ్ ప్రజర్/బీపీ)కి మరోపేరు. బీపీని నియంత్రణలో ఉంచుకోకపోతే అది ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. హార్ట్ ఎటాక్, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్ బారిన పడే ప్రమాదం ఉంటుంది. మరి బీపీ నియంత్రణలో ఉందా? లేదా? అన్నది ఎలా తెలుస్తుంది...? బీపీ మానిటర్ ద్వారా క్రమం తప్పకుండా పరీక్షించుకుంటే సరి. అందుకోసం ఆస్పత్రి చుట్టూ తిరగడం కంటే ఓ మంచి బీపీ మానిటర్ ను ఇంట్లో ఉంచుకోవడం ఉపయోగకరం. మరి కొనే ముందు పరిశీలించాల్సిన విషయాలు ఉన్నాయి. అలాగే, బీపీ గురించి చాలా విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.**

ఆరోగ్యవంతులకు రక్తపోటు 120/80కి మించి ఉండరాదు. కానీ, నేడు మధ్య వయసు దాటిన చాలా మందిలో బీపీ ఈ లెవల్స్ కు పైనే ఉంటోంది. అది కొంత కాలానికి హైపర్ టెన్షన్ గా మారుతోంది. జీవన విధానం మారిపోయింది. ఉద్యోగం, ఇంట్లోనూ రకరకాల ఒత్తిళ్ల కారణంగా బీపీ నియంత్రణ దాటుతోంది. రక్తపోటు నియంత్రణలో ఉంచుకోకపోతే ధమనులను దెబ్బతీస్తుంది. శరీరంలోని కీలక అవయవాలపై ప్రభావం చూపెడుతుంది. అందుకే వైద్యుడి సూచనల మేరకు బీపీ నియంత్రణలో ఉంచుకోవడానికి మందులు వాడాల్సి ఉంటుంది. బీపీ ఎంతుంటుందో క్రమం తప్పకుండా పరీక్షించుకోవాల్సి ఉంటుంది. గుండె నుంచి రక్తాన్ని ధమనులు శరీరంలోని అన్ని భాగాలకు తీసుకెళతాయి. గుండె రక్తాన్ని చాలా ఒత్తిడితో పంప్ చేస్తుంది. దాంతో అది వేగంగా ధమనుల ద్వారా ప్రయాణం చేస్తుంది. ఈ ఒత్తిడినే రక్తపోటు అంటారు. బ్లడ్ ప్రజర్ అందరిలోనూ ఉంటుంది. 120/80కు తక్కువగా ఉన్నంత వరకూ ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు రావు. కానీ ఈ ఒత్తిడి పెరిగిపోతేనే ఎన్నో రకాల సమస్యలు మొదలవుతాయి. 120/80కు మించి 140/90 లోపు ఉంటే దాన్ని ప్రీ హైపర్ టెన్షన్ గా చెబుతారు. అదే 140/90 అంతకంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 1 హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) గా చెబుతారు. 160/100 కంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 2 హైపర్ టెన్షన్ గా, అంతకంటే అధికంగా ఉంటే తీవ్ర సమస్యగా పరిగణించాలి. 60 ఏళ్లు దాటిన వారికి 150/90 ఉంటేనే హైపర్ టెన్షన్ ఉన్నట్టు అర్థం చేసుకోవాలి. అదే విధంగా ఈ రక్తపోటు 85/55 వరకు తగ్గినా ఇతరత్రా ఎలాంటి లక్షణాలు లేకుంటే కంగారు పడక్కర్లేదు. తక్కువగా ఉండి కళ్లు తిరుగుతున్నా, తల తిరుగుతున్నా, మూర్ఛిల్లుతున్నా, ఏకాగ్రత లేకపోయినా, కళ్లు బైర్లు కమ్ముతున్నా, వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. హైపర్ టెన్షన్ ఉన్న సమయంలో తలపోటు, తల వెనుక మెడపై భాగంలో బాగా లాగినట్టు ఉండడం, చిరాకు, కోపం తదితర లక్షణాలు కొందరిలో కనిపించవచ్చు. కొంత మందిలో పైకి ఎలాంటి లక్షణాలు కనిపించవు.

**హైపర్ టెన్షన్ ఉంటే వైద్యుడి చెకప్ అవసరం**

హైపర్ టెన్షన్ ఉన్నవారు ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. అప్పుడు మీ వైద్య చరిత్ర, ఏవైనా గుండె జబ్బులు ఉన్నాయా, పొగ తాగే అలవాటు ఉందా తదితర సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కొలెస్టరాల్, డయాబెటిస్ ఉందేమోనన్న అనుమానంతో రక్త పరీక్షలకు సిఫారసు చేస్తారు. దీనికితోడు వైద్యులు స్టెతస్కోప్ తో హృదయ స్పందనలను పరిశీలిస్తారు. వేగంగా కొట్టుకుంటుంటే ధమనుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈసీజీ, ఎకో, అల్ట్రాసౌండ్ పరీక్షలను సూచించవచ్చు. దీంతో ముందస్తుగా గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు.

**ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే సేఫ్...** ప్రీ హైపర్ టెన్షన్ లేదా హైపర్ టెన్షన్ సమస్య ఉంటేనే బీపీ మానిటర్ అవసరం అన్న భావన ఉంటే దాన్ని చెరిపేయండి. ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే రక్తపోటు నియంత్రణ తప్పకుండా ముందుగానే కట్టడి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 25 ఏళ్ల వయసు దాటిన వారందరూ నెలకోసారి అయినా బీపీ చూసుకోవడం ద్వారా అది నియంత్రణలో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది. ప్రారంభంలోనే డాక్టర్ ను సంప్రదించి సూచనల మేరకు జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్ గా మారకుండా జాగ్రత్త పడవచ్చు. సిస్టోలిక్ ప్రజర్ 180 నుంచి 200 పాయింట్లు దాటితే వారి శరీర ధర్మాన్ని బట్టి పక్షవాతం బారిన పడే ప్రమాదానికి చేరువ అవుతున్నట్టు గుర్తించాలి. శరీరంలో తీవ్ర సమస్య ఉందని తెలుసుకోవాలి. హైపర్ టెన్షన్ ఉన్నవారు ఉదయం వేళ బీపీ మానిటర్ తో రోజుకు ఒక్కసారి అయినా చెక్ చేసుకోవడం ద్వారా ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. స్ట్రోక్ కు గురయ్యే ప్రమాదం ఉన్నవారికి ఉదయం బీపీ ఎక్కువగా ఉంటుందట. వీలుంటే హైపర్ టెన్షన్ బాధితులు ఉదయం, సాయంత్రం కూడా పరీక్షించుకోవడం క్షేమదాయకం.



**బీపీ మానిటర్లలో రకాలు...** డిజిటల్, మాన్యువల్ అని రెండు రకాల బీపీ పరీక్షా యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. మాన్యువల్ అయితే అందులో పాదరసంతో కూడిన స్కేల్ కు ఓ ఎయిర్ బ్యాగ్ (కఫ్) ను పైపు ద్వారా అనుసంధానించి దాన్ని చేతి భుజం కింద కట్టుకోవాలి. 180 పాయింట్ల వరకు గాలి పంప్ చేసి నిదానంగా విడిచిపెట్టాలి. ఆ తర్వాత చేయి మడత భాగంలో కఫ్ కింద స్టేతస్కోప్ ను ఉంచడం ద్వారా బీపీ ఎంతుందో తెలుసుకోవచ్చు. అదే డిజిటల్ అయితే, ఇంత శ్రమ ఉండదు. చేతి పై భాగంలో కఫ్ కట్టేసి బటన్ నొక్కేస్తే చాలు. దానంతట అదే పౌచ్ లోకి గాలిని పంపిస్తుంది. వెంటనే బీపీ ఎంతుందో మానిటర్ లో అంకెల రూపంలో కనిపిస్తుంది. డిజిటల్ లో కూడా మూడు రకాలు ఉన్నాయి. అప్పర్ ఆర్మ్, రిస్ట్, ఫింగర్ బీపీ మానిటర్లు. అప్పర్ ఆర్మ్ అంటే భుజం కింద చేతికి పై భాగంలో కట్టుకునేది. రిస్ట్ కు కట్టుకుని పరీక్షించుకునే దానిని రిస్ట్ మానిటర్ గా పేర్కొంటారు. వేలుకి కట్టుకునే మానిటర్ ఫింగర్ మానిటర్.

**వైర్ లెస్...** వైర్ లెస్ గా పనిచేసేవి కూడా ఉన్నాయి. కఫ్ ను చేతికి కట్టుకోవాలి. బ్లూటూత్ ద్వారా యాండ్రాయిడ్ లేదా ఐఫోన్ లో బీపీ ఎంతుందో చూసుకోవచ్చు. క్వార్డియో, ఐ హెల్త్ తదితర బ్రాండ్లు ఈ రకం మానిటర్లను విక్రయిస్తున్నాయి. ఇందులో ఐ హెల్త్ మానిటర్ ధర ఫ్లిప్ కార్ట్ లో రూ. 5వేలు.

**ఫలితాల్లో కచ్చితత్వం...** వైద్యులు నాణ్యమైన, ప్రమాణాలతో కూడిన బీపీ మానిటర్లను ఉపయోగిస్తుంటారు. మరి ఇంట్లో పరీక్షించుకోవడానికి సౌకర్యంతో పాటు ఫలితాల కచ్చితత్వం కూడా అవసరం. డిజిటల్ లో రిస్ట్ మానిటర్లు కంటే హృదయానికి దగ్గరగా చేతికి కట్టే అప్పర్ ఆర్మ్ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం ఎక్కువ. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా అప్పర్ ఆర్మ్ డిజిటల్ మానిటర్లను మాత్రమే సిఫారసు చేస్తోంది. రిస్ట్, వేలికి ధరించే బీపీ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం తక్కువ కనుక వాటిని సూచించలేదు. ఇక సంప్రదాయ బీపీ మానిటర్ లోనూ ఫలితాలు కచ్చితంగానే ఉంటాయి. డిజిటల్ బీపీ మానిటర్లలో బీపీ ఎక్కువగా ఉంటే రెడ్ కలర్, సాధారణంగా ఉంటే గ్రీన్ కలర్ లో ఫలితాలు కనిపించే సౌకర్యం ఉంది. హైపర్ టెన్షన్ రేంజ్ లో ఉంటే హెచ్చరించే మెషిన్లు కూడా ఉన్నాయి. గతంలో చూసుకున్న రీడింగ్స్ ను భద్రపరిచే సౌలభ్యం కూడా అన్నింటిలో ఉంటోంది. సుమారు 100 నుంచి 200 వరకు రీడింగ్స్ స్టోర్ అయి ఉంటాయి. వైద్యుడు దగ్గరకు వెళ్లినప్పుడు చూపించేందుకు ఈ డేటా ఉపయోగకరంగా ఉంటుంది.

**కఫ్ సైజు..** కఫ్ సైజు చేతికి సరిపోయే విధంగా ఉండాలి. అలాగే సరిగా ధరించాలి. అప్పుడే కచ్చితమైన రీడింగ్ వస్తుంది. పిల్లలకు, పెద్దలకు ఒకే సైజు కఫ్ సరిపోదు. అందుకే వాడే కఫ్ సరిపోకపోతే పెద్దల కోసం మరొకటి కొనుగోలు చేసుకుంటే సరి. కఫ్ లలో స్మాల్, మీడియం, లార్జ్ సైజులు ఉంటాయి. స్మాల్ అంటే 7.1నుంచి 8.7 అంగుళాల మేర కఫ్ పొడవు ఉంటుంది. మీడియంలో 8.8 నుంచి 12,8 అంగుళాలు, లార్జ్ లో 12.8 నుంచి 18 అంగుళాల మేర ఉంటుంది. ఎక్కువ శాతం బీపీ మానిటర్లు మీడియం సైజు కఫ్ తో విక్రయానికి వస్తుంటాయి.


**అడాప్టర్లు ఉన్నవి అయితే బెటర్..** డిజిటల్ మానిటర్లు బ్యాటరీల సాయంతో పనిచేస్తాయి. బ్యాటరీలతోపాటు అడాప్టర్లతో పనిచేసేవి కూడా ఉన్నాయి. అడాప్టర్ అయితే నేరుగా కరెంట్ ప్లగ్ పిన్ కు అనుసంధానించుకుని పరీక్షించుకోవచ్చు.

# సరైన జాగ్రత్తలతో..

**స్త్రీలలో ప్రతి 28 రోజులకు ప్రకృతి సహజంగా జరిగే జీవక్రియ మెన్స్ట్రువేషన్ లేదా నెలసరి. దీనినే రుతుక్రమం అంటారు. ఈ ప్రభావం 5 రోజులు ఉంటుంది. కాబట్టి, నెలసరి సమస్యల పట్ల అవగాహన కోసం ఐదో మాసం అయిన మే నెలను, ఆ నెలలో 28వ తేదీని ఎంచుకున్నారు. 2014 నుంచి ప్రతి ఏడాది మే 28వ తేదీని 'రుతుక్రమ ఆరోగ్య దినోత్సవం'గా జరుపుకొంటున్నారు.**

గర్భాశయం గోడల నుంచి రక్తం, కణజాలాన్ని బయటికి విసర్జించే ప్రక్రియే నెలసరి అంటే. ఆరోగ్యకరమైన నెలసరి స్త్రీలను ఇన్ఫెక్షన్ల బారినుంచి కాపాడుతుంది. దుర్వాసనలు రాకుండా ఉంచుతుంది. నెలసరి సమయంలో సౌకర్యవంతంగా ఉండటానికి దోహదపడుతుంది. ఈ సమయంలో విడుదలయ్యే రక్తాన్ని పీల్చుకునేందుకు శానిటరీ ప్యాడ్స్, ట్యాంపన్స్, మెన్స్ట్రువల్ కప్స్, మెన్స్ట్రువల్ డిస్కులు, పీరియడ్ అండర్వేర్ లాంటి రకరకాల మెన్స్ట్రువల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించినా కొన్ని చిట్కాలను కూడా పాటించాలి.

వెజీనాను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. టాయిలెట్కు వెళ్లిన ప్రతీసారి, మెన్స్ట్రువల్ ఉత్పత్తి వాడటానికి ముందు, ఆ తర్వాత.. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. వాడిన మెన్స్ట్రువల్ వస్తువులను సురక్షితంగా పారవేయాలి. శానిటరీ ప్యాడ్లను తరచూ మారుస్తూ ఉండాలి. ట్యాంపన్లను 4 నుంచి 8 గంటలకోసారి మార్చాల్సిందే. అదే మెన్స్ట్రువల్ కప్స్ అయితే వాడిన తర్వాత తప్పకుండా శుభ్రం చేయాలి. తేలికగా, గాలి ఆడేలా ఉండే కాటన్ లోదుస్తులు ధరించాలి. మెన్స్ట్రువల్ ఉత్పత్తులను రెగ్యులర్గా మారుస్తూ ఉండాలి. ఒకే ప్రొడక్ట్ను ఎక్కువకాలం వాడితే దద్దుర్లు వచ్చే అవకాశం ఉంటుంది. సరిపోయినన్ని నీళ్లు తాగాలి. దీనివల్ల మూత్రనాళం ఎప్పటికప్పుడు శుభ్రపడుతూ ఉంటుంది.



ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. ఇక మహిళల ఆరోగ్యానికి నెలసరి కూడా ఒక సూచిక. నెలసరి క్రమం తప్పిందంటే.. డయాబెటిస్, థైరాయిడ్ లాంటి వ్యాధులకు సంకేతంగా భావించాలి. దీనికోసం క్యాలెండర్ను గానీ, లేదంటే స్మార్ట్ఫోన్లో యాప్ ద్వారా గానీ నెలసరి క్రమాన్ని గమనించుకుంటూ ఉండాలి. నెలసరి సమయంలో దుర్వాసన వస్తున్నా, తీవ్రంగా, అసాధారణంగా నొప్పి ఉన్నా, రక్తం ఎక్కువగా, ఎక్కువ కాలంపాటు బయటికి వెళ్తున్నా డాక్టర్తో మాట్లాడాలి.

# పండంటి.. బిడ్డ కోసం

**కడుపులో పిండం పెరుగుతున్న దశలో ఇద్దరికీ సరిపోయేలా తినమని పెద్దలు చెప్పే మాట ఆశ్చర్యం కలిగిస్తుంది. కానీ అది నిజమే. గర్భిణిగా ఉన్నప్పుడు చేసుకునే ఆహార ఎంపికలు కడుపులో బిడ్డమీద కూడా ప్రభావం చూపుతాయి. పిండం అభివృద్ధి కోసం తల్లి నాణ్యమైన పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో పండ్లు కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయి. అన్ని పండ్లు మంచివే అయినా, గర్భిణులకు కొన్నిటిని మాత్రం తప్పకుండా తినాలని పెద్దలు సలహా ఇస్తారు. ఆ ఐదు ఉత్తమ ఫలాలు...**

**ఆపిల్:** పోషకాలతో నిండిన ఆపిల్ పండ్లు కడుపుతో ఉన్నవారికి ఎంతో మేలుచేస్తాయి. విటమిన్ -ఎ, సితోపాటు ఆపిల్ పండ్లు పొటాషియం, ఫైబర్కు మంచి వనరులు. గర్భిణిగా ఉన్నప్పుడు ఆపిల్ పండ్లు తినని మహిళలకు జన్మించిన పిల్లల్లో 5 సంవత్సరాల వయసులో ఆస్తమా లాంటి శ్వాస సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్టు తేలింది. ఆపిల్ పోషకాలలోని ఫ్లేవనాయిడ్లలో ఉండే పాలిఫినాలిక్ మిశ్రమాలు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవే ఆస్తమా ముప్పును తగ్గించడంలో సహాయకారిగా ఉంటాయి.

**అరటి:** విటమిన్లు, మినరల్స్తో సమృద్ధమైన అరటిపండ్లు గర్భిణులు తప్పకుండా తినాల్సిన పండ్లు. గర్భిణులను వేధించే సమస్యల్లో సాధారణమైంది ఐరన్ లోపం. దీంతో రక్తహీనత తలెత్తకుండా శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయులు పెరగడానికి అరటిపండు దోహదపడుతుంది. గర్భధారణ సమయంలో తలెత్తే వాంతులు, వికారం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అరటిపండ్లలో ఉండే ఫోలిక్ ఆమ్లం కడుపులో ఉన్న బిడ్డకు కూడా మంచిది. ఇది శిశువు ముందస్తు ప్రసవానికి గల అవకాశాలను తగ్గిస్తుంది.



అంతేకాకుండా గర్భిణిగా ఉన్నప్పుడు తిండి అంటే మొహం మొత్తుతుంది. అరటిపండు తినడం వల్ల ఆకలి పెరుగుతుంది.

**దానిమ్మ:** దానిమ్మ పండ్లలో పాలిఫినాల్ స్థాయులు అత్యధికంగా ఉంటాయి. గర్భిణిగా ఉన్నప్పుడు దానిమ్మ పండ్లు తినడం వల్ల శిశువుల నాడుల సంరక్షణలో ఆ పాలిఫినాల్స్ సహాయకారిగా ఉంటాయి. అంతేకాకుండా దానిమ్మపండ్లు విటమిన్ కె, ఐరన్, ఫైబర్, ప్రొటీన్, క్యాల్షియం లాంటివాటికి పెద్ద నిధులు కూడా.

**నారింజ:** గర్భిణులు తీసుకునే పండ్లలో ముందువరసలో ఉండేవి నారింజ. వీటిని పండుగాను, లేదంటే రసం రూపంలోనూ తీసుకుంటారు. అయితే ప్రిజర్వేటివ్లు ఉండే టెట్రా ప్యాక్ జ్యూస్లను మాత్రం తీసుకోకపోవడమే మంచిది. నారింజను పండు రూపంలో తింటే దాని ప్రయోజనాలు పూర్తిగా చేకూరుతాయి. ఒకవేళ పండు ఇష్టం లేకపోతే, ఇంటి దగ్గరే తాజా పండ్ల రసం తాగాలి. నారింజ రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. పైగా కడుపులో ఉన్న పిండం మెదడు అభివృద్ధిలో నారింజ దోహదపడుతుంది. రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది.

**మామిడిపండ్లు:** చాలామంది గర్భిణులు మామిడికాయ, చింతకాయ అంటే ఉవ్విళ్లూరుతుంటారు. ఎ, సి విటమిన్లతో సమృద్ధమైన మామిడి పండ్లు కూడా కడుపుతో ఉన్నప్పుడు ఇష్టంగా తింటారు. సహజంగా మగ్గిన పండ్లయితే ఫర్వాలేదు, కానీ క్యాల్షియం కార్బయిడ్ వాడిన పండ్లతోనే సమస్య అంతా. కాబట్టి, గర్భిణులు మామిడి పండ్ల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిందే.

సత్యమేవ జయతే



# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి

'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డ్ టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం – ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా – ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కృతి కిందకు వస్తాయి. ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కృతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు– 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి



సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది. చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు. సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటీని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి ! గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి. భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి. పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్డియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

## వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకు
పాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానదంలా.

## భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళ
అటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ

# యాసభాషల సమాహారం వ్యాకరణం

**యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.**

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డు పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హెూలడే క్కాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956–57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.

సూత్రాలు ఎలా ఉన్నాయంటే?


వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి.. రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు–రాజులు–రాజును–రాజు చేత–రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ా

%'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %––% నవల –నేజా – నేజ –లకోరీ –లకోరి – తేజీ –– తేజి' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి–అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు.

'పెండ్లి'–'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే %ా% 'బహువచన పరమైతే 'పెండ్లి' శబ్దానికి బిందు పూర్వక 'డు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిండులు %––% ఉత్వలోపం పెండిండ్లు–డాకు 'ళా' దేశం బిందులోపం –పెండ్లిళ్లు %––% పెండిండ్లతో %––% పెండ్లిళ్లతో %––% పెండ్లిండ్లలో %––% పెండ్లిళ్లలో– అని వివరణిచ్చారు.




ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే– 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి–పెళ్ళి–'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం–పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.

నుదుల గురించి వచ్చే ప్రస్తావనలో%ా% 'కొన్ని నుదుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా

ఆది:–దబ్బడ–దిబ్బడ–టంగణా–టింగణా, మధ్య:–తడక–తడిక–నరయు–నరియు–నెరయు–నెరియు,

అంతం:–చిన్న–చిన్ని–పోలిక–పోలికి.

మరి కొన్ని నుదులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు..

మధ్య: –నడచు–నడుచు–నడవడి–నడువడి–చదను–చదును., చలవ–చలువ–నలగు–నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ా% ఉదాహరణగా

ఆది:–గడ–గెడ–గడ్డ–గెడ్డ–గంతులు–గెంతులు, –నమిలి–నెమిలి–మట్టె–మెట్టె, మయివడి–మెయివడి–రక్కొను–రెక్కొను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు–ఉసుళ్లు–ఇసుక– ఉసుక' అని వివరించారు.

మధ్య: –మొగిలి–మొగులు–మొయిలు–మొయులు–అరిది–అరుదు.. అలికిడి–అలుకుడు–కానిక–కానుక–కుత్తిక–కుత్తుక, నాలిక– నాలుక–పిచ్చిక–పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి –నాకలోకం నందుండి %––% నడాననుంచి %––% నడాన నుండి, నడాన్నుంచి– నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీది కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ా% అ–కడ–ఆడ–అక్కడ, ఈ–కడ–ఈడ–ఇక్కడ, ఏ– కడ–ఏడ–ఎక్కడ, ఆది శబ్దం చేత–పెందల–కడ–పెందలాడ–పెందలకడబీ తల–కడ–తలాడ–తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ–రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ–తూరి–తేప–సారి–మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.

# మన పలుకుబడికి పట్టం



తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు.

ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు తలలు పండిన వారి అనుభవరాశిని కాచి, వడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపు సొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి, ప్రాణధాతువుల వంటివి అంటారు యశోదారెడ్డి.

తెలంగాణ ప్రాంతం నిజాం పాలనలో కునారిల్లిన సమాజం నుంచి మొదలుకొని అంటే 1930వ దశకం నుండి 2007 దశకం సగం కాలం వరకూ యశోదారెడ్డి మూడు తరాలనూ, ఆ తరాలలో వచ్చిన అనేక మార్పులనూ గమనించారు. గ్రామాల్లో, పట్టణాల్లో వేగవంతంగా వచ్చిన మార్పులు, కుటుంబాల్లో వాటి భావజాలాల్లో వాటి ప్రభావాలూ, తదనుగుణంగా వచ్చిన మార్పులనూ గుర్తించిన ఆమె వాటన్నింటిని తన కథల్లో ప్రస్ఫుటింపజేస్తూ ప్రస్తావించారు. ఆచార్య పాకాల యశోదారెడ్డి 1929 ఆగష్టు 8న మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లి గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి కత్తి కాశిరెడ్డి, తల్లి సరస్వతమ్మ. గ్రామంలో అందరూ ఆమెను ఎచ్చా, ఎచ్చమ్మా అని పిలిచేవారట.

తెలుగు నుడికారాన్ని గురించి ఈ తెలంగాణ భాషా ప్రేమికురాలు ఏమంటారంటే 'ఇప్పటి మన వ్యవహార భాష సామెతల సొంపును, నుడికారపు సొగసును, జాతీయపు బిగువును కోల్పోయి కేవలం అభిప్రాయ ప్రకటనకు ఉపకరణ రూపంలో యాంత్రికంగా మారింది. ఈ స్థితి అనేక భాషల ప్రభావంతో సంభవించిన దారిద్ర్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ అసలు సిసలైన తెలుగు భాషా రుచిని ఆస్వాదించ దలిచితే తెలంగాణపు తెలుగును చదవండి, వినండి' అంటారు.

తెలంగాణ తొలితరం కథ రచయిత్రి యశోదారెడ్డి స్థానం తెలుగు కథా సాహిత్యంలో విశిష్టమైనది. తన బాల్య జీవిత ప్రభావం వల్ల యశోదమ్మకు గ్రామీణ, యాస, భాషలపైన పూర్తి మక్కువ ఏర్పడింది. యశోదమ్మ నుంచి 'ఎచ్చమ్మ'గా మారిపోయిన ఆ పల్లె కోయిల దగ్గరున్న అతిపెద్ద ఆయుధం కలం. ఆ కలం నిండా మధు రమైన తెలుగు పదబంధాలు, జాతీయాలు, నుడికారాలు, సామెతలు, పలుకుబడులు, కతలు. సహజమైన జీవిత దృశ్యాలు, ఘటనలు, అనుభవాలను చిక్కనైన భాషా సొగసులతో పొదిగి కథా రచన గావించిన రచయిత్రి యశోదమ్మ. ఇప్పటికే చాలా వరకు జన వ్యవహారంలో నుంచి తొలిగి ఎక్కడో కొన ఊపిరితో ఉన్న పలుకుబడి ఊపిరిపోకుండా కాపాడేందుకు 'ఎచ్చమ్మకతలు' కథల సంపుటిని తీసుకువచ్చారు. అందుకొరకు 'నీ,నా' భేదాలను మాని విశాల దృక్పథంతో, సమదృష్టితో పరిశీలించగలరని మనవి అంటూ 'ఎచ్చమ్మకతలు' కథా సంపుటికి తమ మనసులోని మాటను 'నా మాట' రూపంలో తెలిపారు యశోదారెడ్డి. దీనిలోని కతలను 1950లో దక్కన్ రేడియోలో 'మహాలక్ష్మి ముచ్చట్లు'గా ఆమె వినిపించారు. ఈ కతలలో నుంచి మచ్చుకు రెండు కతల సారాంశాన్ని పరిశీలిద్దాం.

'కాలం చెప్పిన తీర్పు' : ఈ కథ గ్రామంలో ఒక 'దొర వ్యవస్థ'. గ్రామంలో గోవిందు, అతని భార్య వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. వారి కొడుకు ఎలమంద, కోడలు బీమమ్మ వారి కొడుకు కోదండం. వారందరికీ దొర కుటుంబం కలిగించిన ఇబ్బందులతో పాటు నిబద్ధతతో, శ్రమతత్వంతో బీమమ్మ కుటుంబం ఎదిగిన తీరును కండ్ల ముందుంచుతుంది. ఎలమంద పొలం పని చేస్తూ పాముకాటుతో చనిపోతాడు. నర్సయ్య పంతులు మాట మీద బీమమ్మకు కొంత భూమిని ఇచ్చి ఆమె కొడుకు కోదండాన్ని తన కొడుకుతో పాటు చదివిస్తాడు దొర గోపాల్‌రావు. గోపాల్‌రావు గుండెపోటుతో మరణించడంతో పెత్తనం దొరసాని పాపమ్మ చేతికొస్తుంది. ఆమె దృష్టి బీమమ్మ కష్టంతో సాగు చేసుకుంటున్న కూరగాయల తోటపై పడుతుంది. కరణం భార్య అండమ్మ సహాయం తో పాపమ్మ ఆమె గుడిసెనూ, తోటనూ నాశనం చేయిస్తుంది. అంతే కాదు పరీక్షల సమయంలో కోదండాన్ని పిలిపించి అతని చదువును చెడగొట్టాలనుకుంటుంది. అది తెలిసి భీమమ్మ దొరసానిని ఛీత్కరించుకుంటుంది.

కొన్నేండ్లు గడిచాక ఆగష్టు15న ఆ ఊరిలో జెండావిష్కరణ బాధ్యత కొత్తగా వచ్చిన డిప్యూటీ కలెక్టర్ కోదండంపై పడుతుంది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఆ ఊరికి వచ్చిన కోదండం ముందుగా బీమమ్మకు, నర్సయ్య పం తులు కాళ్ళకు దండం పెట్టి, తనకు వేసిన దండ[illegible]ంటికి పోయి ఆయన ఫోటోకు వేస్తాడు. ఆ సంఘటన చూసిన పాపమ్మ తాను ఒక హీనమైన ప్రాణిగా భావించుకుంటుంది. పెద్ద దొర రాసిచ్చిపోయిన భూమి పట్టా కాగితాలను దొరసాని చేతిలో పెట్టి 'అమ్మా మ నుషుల్ని మనుషుల్లా చూడడం నేర్చుకోండి. కాలం మారింది. వెనకటి జులుం చెల్లదు, ఎద మెత్తన మంచిది. అని దండం పెట్టి తన వాహనం లో తల్లిని, నర్సయ్య పంతులునూ తీసుకొని వెళ్ళిపోతాడు కోదండం. ఈ కథలో కాల మే తీర్పు చెప్తుంది.

దొరా నన్ను అమ్ముకోకు : ఈ కథ ఊరిలో మంచిగా బతుకుతున్న పరమేశం, అతని భార్య సీతమ్మ, దోస్తుగా వచ్చి సీతమ్మపై కన్నేసి పరమేశం జీవితాన్ని తప్పుదారి పట్టించ జూసిన ఒక దుర్మార్గుడి చుట్టూ అల్లిన కథ. దోస్తు మాటలతో ప్రభావితుడైన పరమేశం తన వేషాన్నీ, పద్ధతులనూ మార్చుకుంటాడు. సీతమ్మను అంతగా పట్టించుకోడు. అయినా అతని తప్పిదాలన్నీ మరచి సీతమ్మ భర్తను ప్రేమిస్తూనే ఉంటుంది. ఆహారపు అలవాట్లతో సహా జీవన విధానాన్ని మార్చేసిన ఆ దోస్తు పలు ప్రలోభాలతో పరమేశంను ఏమార్చే ప్రయత్నం చేస్తాడు. 'గుడికుప్ప' దగ్గర రోడ్డు ప్రారంభోత్సవానికి మినిష్టరును ఆహ్వానిస్తారు. ఆ సందర్భంగా అక్కడ మినిష్టర్‌కు, ఇతర అధికారులకూ సీతమ్మ చేసిన వంటలు బాగా నచ్చుతాయి. పరమేశాన్ని దగ్గరకు పిలిచి 'సూడు పరమే శం నీవు అదృష్టవంతుడివి. సీతమ్మ నీకు పెండ్లామైంది. ఆ తల్లి అసొంటి చేదోడు ఉండంగ నీకేం కొదువయ్య ! అన్ని ఏర్పాట్లు బందోబస్తుగనె నడ్సినవి' అంటూ సెబా సు పలికి వెళ్తాడు. మిగిలిన వాళ్లకు తిండి తిప్పలు చూ స్కోటంలో మునిగిపోయిన పరమేశం దోస్తు కోసం వెతుకుతాడు. ఆ సమయంలో పరమేశంకు అతని భార్య సీత గుర్తొస్తుంది. ఏదో తప్పు చేస్తున్నట్లనిపిస్తుంది. ఈ పూట కు సీత నేను కల్సి భోజనం చేస్తం అనుకుంటూ ఇంట్లోకి పోతుంటే సీతతో అసభ్యంగా మాట్లాడుతున్న దోస్తు గొం తు వినిపిస్తుంది. ఆ క్షణంలోనే వచ్చిన పరమేశంను జూసిన సీత తన సేయి వట్టిన ఆ దోస్తును గజ్జికుక్కను చూసి సీదరించుకుని, పురుగును దుల్పరిచ్చినట్టు దుల్పరిచ్చి నీకెంత ధైర్నంరా? అనుకుంటూ ఇడిపిచ్చుకొని పరమేశాన్ని అల్లుకుంట దొరా! నన్నుగూడ అమ్ముకోకు అంటుంది. దోస్తును నిప్పులొలుకుతున్న చూపు జూస్తా డు పరమేశం. ఆ సూపును తట్టుకోలేని దోస్తు జారుకుంటాడు. తప్పు తెలుసుకున్న పరమేశం 'సీతా.. చచ్చిన పామును కొట్టకు' అంటూ పశ్చాత్తాపంతో సీతతో లోపలికి నడుస్తాడు. ఈ కథల్లోని సంభాషణలన్నీ తెలంగాణ భాష, యాసల సంస్కృతికి అద్దం పడతాయి. అనితరసాధ్యమైన కథారచన, శైలి, ఇతివృత్తం, రూప నిర్మా ణం, భాషాధారలన్నీ కూడా యశోదారెడ్డి ప్రత్యేక లక్షణాలు. కథలన్నీ సానుకూల మార్పును కోరుకునేవే. ఆలోచింపజేసేవే. తెలంగాణ భాష, యాస పట్ల ప్రే మను మమకారాన్ని కలిగించేవే. అసలు సిసలైన భాషతో, యాస తో కూడిన యశోదమ్మ సాహిత్యాన్ని, తెలుగు భాషా రుచి ని ఆస్వాదిద్దాం. 'నాకు సాధ్యమైనంత వరకు రేడియో ప్రసంగాల ద్వారా ఈ మాట తీపిని ప్రసారం చేయడం జరిగింది. మా ఊరి ముచ్చట్లు తర్వాత ఇది రెండో కథా సంపుటి. యాస ముసుగులో దాగిన ఆణిముత్యాలను ఏరి తెలుగు సాహితీ సుందరిని అలంకరిస్తారనే ఆశతో ఈ కృషి చేయడం జరిగింది' అన్న మన యశోదమ్మ ఆశలను, ఆకాంక్షలను అర్థం చేసుకుని, అక్కున చేర్చుకుందాం.

# పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా
పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది
కదా!



మత ఘర్షణలతో మారణహోమం
చెప్పేది ప్రజాస్వామ్య నీతులు...
చేసేది ధనస్వామ్య చేతలు
భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి
జీవిస్తున్న మతాల మధ్య మత ఘర్షణలు..
మారణహోమం సృష్టించటానికి
లౌకిక భారతదేశాన్ని 'హిందూత్వ' రాష్ట్రంగా
మార్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ పథకం
'ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే చట్టం' పేరుతో
ముస్లింలను ఒంటరి చేయటమే అసలు కుట్ర
దానికి ఆయుధం యుసిసినే
మత విశ్వాసాలు.. సామాజిక న్యాయం,
జీవనశైలి, సాంస్కృతిక విభేదాలతో
వ్యక్తిగత చట్టాలు, హక్కులు,
కుటుంబ సంబంధాల నిర్ణయం
వాటి విచ్ఛిన్నానికే కేంద్రం కంకణం
అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం
కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలే లక్ష్యం
ఏకరూప పౌరస్మృతి కోసమే ఆరాటం
ఆర్‌ఎస్‌ఎస్ ప్రణాళికతో వచ్చే ఎన్నికలే లక్ష్యం


# స్త్రీవాదం సంఘటిత పరచిన కవిత్వం



జీవితమనేది ఒక అద్భుతమైన గాథ. ఈ గాథలోని పాత్ర కలలు కనాలి. కలలు కూడా కననివ్వని, కన్న కలలను దోచుకొని అణగదొక్కే ఒకానొక సమాజం ఉన్నంతవరకూ మహిళాలోకం అభివృద్ధి దిశలో పయనించలేదు. ఈ కుట్రలను ఛేదించాలంటే, బీ వైజ్, బీ బ్రేవ్, బీ ట్రిక్కీ అనేలా ఉండాలి. ఈ సత్యాన్ని గ్రహించి కొత్త అడుగులు వేస్తేనే స్త్రీ సమాజం మనగలుగుతుంది. ఇదే ప్రయత్నం చేస్తున్నది ప్రస్తుత స్త్రీ సమాజం అని చెప్పేదే 'సంఘటిత' శక్తి! నేను ఎగురగలనా అనే సందేహం నీకు వచ్చిన మరుక్షణం ఆ పని ఎన్నటికీ చేయలేని స్థితిలో నీవు పడతావు అనే మాటను తరచి చూసుకోవాలి. నువ్వు నడవగలిగినంత, నువ్వు మాట్లాడగలిగినంత, నువ్వు ఎగురగలిగినంత%ొా%. ఎగురలేకపోతే చింతించనక్కర లేదు. ఎంత ఎత్తుకు ఎగురగలిగితే అంత. నిజాయితీని తలకెత్తుకున్నవాళ్లు సోపానాలను ఎదురేగుతూ ఎక్కేస్తారు. ఈ సోపానాలు ఏవో తెలిపే కవిత్వమే, కథలే స్త్రీవాద సాహిత్యం. కౌటుంబిక జీవన వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చే దేశం మనది. స్త్రీ, పురుషులిద్దరూ సమానస్కంధులు. కానీ ఇండ్లల్లోనే ఆడవాళ్లను సమానంగా చూడరు. ఆఫీసులు,కాలేజీలు, రాజకీయాల్లో ఎక్కడై నా అంతే. అందుకే కలాలెత్తాల్సి వచ్చింది. పురుషాధిక్యాన్ని విమర్శిస్తుంది స్త్రీవాదం. పురుష సమాజాన్ని కాదు. ఇది జెండర్‌డిస్క్రిమినేషన్‌కు నిరసన అంతే. 'రెండు కండ్లనుంచి చూపులు సూదుల్లా వచ్చి/ మాంసపు ముద్దలపై విచ్చలవిడిగా తిరుగు తుంటా యి/ కనిపించినప్పుడల్లా కంపరం పుట్టేలా/ ఒంటి మీద చూపులు చెదల్లా పాకుతుంటాయి' (చూపులు), జయప్రభ ఎప్పుడో రాసిన ఈ కవితను ఇక్కడ తప్పనిసరి గుర్తు చేసుకోవాలి. స్త్రీవాదం ఎందుకు అవసరం అంటే ఇదిగో ఇందుకు! ఈ పంక్తుల్లోని భావాన్ని విడమరిచి చెప్పకున్నా తెలిసిపోతుంది. అందుకే, 'ఈ దేశంలోని ఆడఎ'అమ్మా/ కాలేజీలో ఎవడో వెంటపడుతూ/ బంగారం అంటూ పిలుస్తున్నాడే/అని చెప్పాలనుంది కానీ భయం/చెబితేనువ్వెందుకు దిక్కులు చూస్తున్నావని/అమ్మ తిడుతుంది.' (బంగారం) కవిత ఇలా సాగుతుంది. అవకాశం కోసం కాచుక్కూచునే ప్రబుద్ధులున్న లోకం ఇది! విషపాత్కులుంటారు. పసిగట్టాలి,తరిమికొట్టాలి. ఇవే ఆడపిల్లలకు చెప్పాల్సిన పాఠాలు.

'నీ ఇంటికి వెలుపల దీపమయ్యే/ ఆమె మనసే మిటో గుర్తించని అహంతో/ ఓ భ్రమలో ఉన్నావు / నీ మనోదర్పణం లోంచి చూడు/ మనకు మనమే ఆయుధాలం'(చీకటి దీపస్తంభం) అమ్మనైనా, భార్య నైనా మనసుతో చూడాలి కదా. ఇదీ కవయిత్రి భావన! ఇక మరో కవిత 'ఆకాశంలో సగమంటే నమ్మి / అధికారపీఠాల వాటాల వెతుకులాటలో/ అనివార్యంగా తప్పిపోతూనే ఉన్నాను' (తప్పిపోయాను) కవిత సమకాలీన పరిస్థితులకు అద్దం పడ్తున్నది. ఏ దేశచరిత్ర చూసినా ఆడవాళ్లే ఆడవాళ్ళ హక్కుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన దేశంలో సంప్రదాయాల, ఆచారాల పేరు చెప్పి ఆడవాళ్లను అణగదొక్కుతున్న వైనాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. ఏ కులం తీసుకోండి, ఏ మతం తీసుకోండి. ఆడవాళ్ళ పరిస్థితి అంతా ఒకే తీరు. ఇక సామాజిక కోణంతో చూస్తే అంతులేని విషాదమే స్త్రీల జీవితంలో ! 'రోజ్‌దార్‌లందరి మత్తును విడగొడ్తాయి / ఆమె చేతులు / ఫజర్ నమాజ్ తరువాత / సేద తీరుతారు / ఆమె తప్ప / బేర్‌దార్‌ల కోసం మళ్లీ కదం తొక్కుతాయి ఆమె చేతులు' (నిరామయ సైరన్ ఆమె) ఎంతటి ఆవేదన ఉన్నదీ కవితలో! ఆడవాళ్ల నెలసరి బహిష్టు ఎంతో అవస్థను తెచ్చి పెడ్తుంది. అయినా ఏ పనులూ ఆగవు. అందుకే ఓ కవిత లా ప్రశ్నల నుంచి సలహా కూడా అవుతుంది. 'అప్పుడప్పుడు అరిస్తే అర్థం చేసుకో/ ఎప్పుడైనా గోల చేస్తే / కాస్త గోప్యంగా ఉంచు/ ఒక్కసారి ఆమె నిశ్శబ్దపు ఘోషను విను' (శ్వేత రుధిరం) కవిత్వం కనువిప్పును కలిగించాలి. ఈ సంఘటిత సంకలనం ప్రతి వాక్యం ప్రతిభావం కోట్ల కోట్ల సత్యాల్ని మోసుకొచ్చింది. ఇందులోని కవితా శీర్షికలే కవితామయంగా ఉన్నాయి. మచ్చుకు 'సాధారణ గృహిణి కాదా సర్వోన్నత శక్తి', 'నడుస్తున్న చరిత్ర', 'అలసిన మనసు', 'గాయాలగని', 'మోకరిల్లిన సింహం', 'చైతన్యానికి రెక్కలు మొలవాలి', 'మాక్క ముక్కుపుల్ల గీన్నే పోయింది', 'ఆగామి కాలం ఆమెదే', 'దగాపడ్డ పూవు', 'ఆమె గొంతుకనై', 'నేనెట్లా అపవిత్రనౌతా', 'కొలిమి బంధం','సమాప్త గీతం', 'చిక్కటి రేఖ', 'వెంటిలేటర్ జీవితాలు', 'ఆమె అచ్చంగా ఆమెకే తెల్సు', 'ఆకాశంలో సగం నేను', 'సుమబాలలు స్వయం సిద్ధలుగా' వంటి కవితల పేర్లే ఆలోచనాత్మకంగా ఉన్నాయి. ఇక కవిత్వం ఎంత బాగుంటుందో ఆలోచించవచ్చు. ఎన్నిరకాలుగా స్త్రీలు వేదనలకు గురవుతున్నారో ఈ పేర్లే చెప్తాయి. 'ఆమె గగనంలో విహంగమా', 'ఆమె ఇప్పుడో ఫ్యాషన్ ఐకాన్', 'వదిలేయాల్సి వచ్చిన ఇల్లు','మనకు మనమే ఆయుధాలం', 'అమ్మనై అడుగుతున్నా','మార్నింగ్ సాగా', 'ఇప్పుడున్న కర్తవ్యం', 'లాక్ డౌన్ అమ్మ', 'మగువ అంతర్యుద్ధం', 'జగన్నాథ రథచక్రాలు' ఇలా ఒక్కో శతఘ్ని తప్పుడు ఆలోచన ల్ని చీల్చి చెండాడేలా ఉన్నాయి

# పక్షి వాలే గానమొకటి...



ఇంకొంచెం వెలుగులు వస్తే బాగుండు
ఎవరో ఆ తెర తీస్తే బావుణ్ణు
మసకబారిన చంద్రుడు
భూమిని ప్రశ్నిస్తున్నాడు
ఏ కలుగులో ఈ మనుషులని
విఫలులై చూడడం తప్ప
ఏం చేశాం మనం
నిషేధ నిప్పు కణికై ప్రగాఢంగా
దిండు కింద పొగలు లేపుతుంది
ఇంకా అక్కడే నిరీక్షిస్తున్నావా
రెండు పరిచర్యల కాడ
ఎండుటాకుల మైదానంలో
కొంత పూతను కూడా మేలుకొలుపు
నిలబడు కాసేపు వణకక..
వీలున్నప్పుడే జీవించేస్తే
భుజాన భారపు మూట వేసుకోక..
నడుస్తున్న కాలానివే నువ్వు కదా
ఇంకేం చూస్తావు తల లోపలికి
అరచేత్తో అలా తాడించు ఆకాశంలోకి
కొన్ని అరలు తెరుచుకోవచ్చు
కన్న కలలన్నీ ఒక్కో కుండగా పోగుపడుతూ
నీ దేహం మొత్తం నిండి మక్కిపోయాయి
వేడి తగిలి మొలకలెత్తి ముక్కిపోయాయి
అయ్యో గమనించాలి నిజానికి
బూజుపట్టి ఎండిపోయాయో
కానీ మహాశక్తి సంపన్నుడి ప్రయత్నం..
మళ్ళీ మళ్ళీ తెగిన పాటలా
క్రమంగా నిత్యంగా కాకుండా
విడిచి విడిచి ఆ నిడివిలో అప్పుడప్పుడు..
ఆమాత్రం దానికి ఇలా ఉంటే
మరి మొత్తంగా నిరంతరంగా చేసి ఉంటే
ఈ రోజు అది తోటై విరగబూసేది
పక్షులు వాలే గానమయ్యేది
ఒక సారవంతమైన పాఠం అయ్యేది కదా!

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,260 | 86,260 |
| ముంబయి | 87200 | 87240 |
| న్యూఢిల్లీ | 87,400 | 86,100 |



## త్వరపడండి.! మీ దగ్గర రూ. 2 వేల నోటు ఉందా.? ముగుస్తున్న డెడ్‌లైన్.. మరి నెక్ట్స్ ఏంటి.!




మీ దగ్గర 2వేల రూపాయల నోటు ఇంకా ఉందా? బ్యాంక్‌లో డిపాజిట్ చేయకుండా మర్చిపోయారా? ఇవాళ, రేపు మాత్రమే గడువు ఉంది. త్వరగా త్వరపడండి.. లేదంటే న్యాయపరమైన చిక్కులు తప్పవు.. అయినా లైట్ తీసుకుంటే కటకటాలు లెక్కించడం ఖాయం. ఎందుకంటారా? మరి ఈ స్టోరీ మీ కోసమే. ఇక్కడ కీలక విషయాలు తెలుసుకోండి.. పదండి చూద్దాం..మీ దగ్గర 2వేల రూపాయల నోటు ఇంకా ఉందా? బ్యాంక్‌లో డిపాజిట్ చేయకుండా మర్చిపోయారా? ఇవాళ, రేపు మాత్రమే గడువు ఉంది. త్వరగా త్వరపడండి.. లేదంటే న్యాయపరమైన చిక్కులు తప్పవు.. అయినా లైట్ తీసుకుంటే కటకటాలు లెక్కించడం ఖాయం. ఎందుకంటారా? ఈ స్టోరీ మీ కోసమే.నోట్ల రద్దు.. సామాన్యుల్నే కాదూ బడాబాబుల్ని సైతం ఇబ్బందులు పెట్టింది. 2016, నవంబర్ 19 అర్ధరాత్రి నుంచి 500, 1000రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. నోట్ల రద్దు తరువాత రిజర్వ్ బ్యాంక్ 2వేల నోట్లను విడుదల చేసింది. పింక్ నోట్ పేరుతో ఈ నోట్లు ప్రజల మధ్య సందడి చేశాయి. అయితే 7ఏళ్లు కూడా తిరక్కుండానే ఈ ఏడాది మే 19న 2వేల నోటును వెనక్కి తీసుకుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. ఎవరి దగ్గరైనా 2వేల నోట్లు ఉంటే వాటిని బ్యాంకులలో మార్పు చేసుకోవాలని సూచించింది. నోట్ల మార్పిడికి సెప్టెంబర్ 30 వరకు గడువు ఇచ్చింది.2000 నోట్లను తమ బ్యాంకు ఖాతాల్లోకి డిపాజిట్ చేయడానికి ఎలాంటి పరిమితి లేదు. అయితే ఆర్బీఐ సూచనలు, చట్టపరమైన నిబంధనలకు లోబడి డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. మే 23, 2023 నుంచి ప్రజలు తమ దగ్గరున్న 2000 నోట్లను ఏ బ్యాంకులో అయినా ఇతర డినామినేషన్ల నోట్లుగా మార్చుకోవచ్చు. రోజుకు 20,000 వరకు మాత్రమే మార్చుకునే అవకాశం ఉంది. అకౌంట్ లేకపోయినా నిర్దేశించిన గుర్తింపు పత్రాలతో బ్యాంకుకు వెళ్లి నోటు మార్చుకునే వెసులుబాటు ఉంది. నోట్ల మార్పిడి కోసం ఎలాంటి కస్టమర్‌లకు ఛార్జీలు ఉండవు.

పెద్ద నోట్ల రద్దు అనంతరం 2016లో 2 వేలు నోట్లను ఆర్‌బీఐ అందుబాటులోకి తెచ్చింది. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా ఈ ఏడాది మే నెలలో ఉపసంహరించుకుంది. నోట్లను రద్దు చేయకపోయినా ఇప్పటికీ లీగల్ టెండర్‌గానే 2వేల నోటు కొనసాగుతోంది. ఆర్బీఐ గణాంకాల ప్రకారం.. 2000 నోట్లు వాసప్ ప్రకటన వెలువడిన తర్వాత 20 రోజుల్లోనే 50 శాతం 2వేల నోట్లు బ్యాంకులో జమ అయ్యాయి. ఆగస్ట్ 31 నాటికి దాదాపు 93శాతం 2వేల నోట్లు తిరిగి వచ్చాయి. 7శాతం నోట్లు ఇంకా మార్కెట్లోనే ఉన్నాయి. ఈ 7 శాతం నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి బదులుగా.. ప్రజలు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో క్యాష్ ఆన్ డెలివరీ ద్వారా డబ్బును మార్చుకుంటున్నట్టు తెలుస్తోంది. అయితే శుక్ర, శనివారాలే గడువు మిగిలి ఉండటం.. మిగిలిన ఏడు శాతంలో ఎంత మొత్తం వెనక్కి వస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# వ్యాపారం

## ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతున్నారా? కొత్త నిబంధనలు



వస్తు-సేవల పన్ను అంటే ఆన్‌లైన్ గేమింగ్‌పై 28%గా మారబోతోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) ఛైర్మన్ సంజయ్ అగర్వాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా గేమింగ్ కంపెనీలకు లీగల్ నోటీసు పంపినట్లు తెలిపారు. సెప్టెంబర్ 30లోగా అన్ని రాష్ట్రాల శాసనసభలు జీఎస్‌టి సవరణ బిల్లు ని ఆమోదించాలని లేదా ఆర్డినెన్స్ తీసుకొచ్చి నుంచి అమలు చేయాలని సంజయ్ అగర్వాల్ స్పష్టం చేశారు. ఇది అమలులోకి వచ్చిన 6 నెలల తర్వాత ఫలితాలలను రివ్యూ చేస్తామని అయన వెల్లడించారు. ఆన్‌లైన్ గేమింగ్, గుర్రపు పందెం, క్యాసినోలపై 28% జీఎస్టీ విధిస్తున్నట్లు జీఎస్టీ కౌన్సిల్ జూలైలో ప్రకటించింది. సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకున్నారు.

ప్రస్తుతం, చాలా ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు 18% %+రూ% చెల్లిస్తున్నాయి. క్యాసినోలు, బెట్టింగ్ అలాగే అవకాశంతో కూడిన ఇతర గేమ్‌లు 28% జీఎస్టీ పరిధిలో ఉంటాయి. గుర్రపు స్వారీ లేదా గుర్రపు పందేలలో, ఒక బెట్టింగ్ కు వచ్చే వాటా విలువపై ప్రభుత్వం 28% జీఎస్టీ వసూలు చేస్తుంది. భారత్ లో ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్ ఎంత ఉంటుందో ఆ లెక్కలు ఒకసారి చూద్దాం. దేశంలోని 40 కోట్ల మంది ప్రజలు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతున్నారు. ఈ పరిశ్రమ విలువ 5 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 41 వేల కోట్లుగా ఉంటుందని అంచనా. దేశీయ మొబైల్ గేమింగ్ పరిశ్రమలు 2017-2020 మధ్య సంవత్సరానికి 38% చొప్పున వృద్ధి చెందాయి.ఈ పరిశ్రమ ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వృద్ధిని చూపిస్తోంది. భారతదేశం తర్వాత, చైనా- అమెరికాల గేమింగ్ వృద్ధి 8% - 10%గా ఉన్నాయి. ఈ లెక్కలు చాలు ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్ వాల్యూ ఎంత ఉందో తెలుసుకోవడానికి ఇప్పుడు ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ జీఎస్టీ నిబంధన పరిశ్రమలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందనేది అర్థం చేసుకుందాం. టీసీఎస్-ఇన్ఫోసిస్ సహా అనేక పెద్ద కంపెనీలు ఆన్‌లైన్ గేమింగ్ రంగంలో ఉన్నాయి. ఈ రంగానికి సంబంధించి దాదాపు లక్ష మంది నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.గేమింగ్-జూదం రెండిటి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. జూదం అంటే గ్యాంబ్లింగ్ అనేది అదృష్టం పై ఆధారపడి ఆడే పందెం ఉదాహరణకు రమ్మీ వంటివి. మరోవైపు గేమింగ్ అంటే చెస్ లాంటి స్కిల్స్ తో ఆడే ఆటలు. ఇవి మానసిక సామర్థ్యాలపై ఆధారపడి ఉంటాయి. ఈ రెండు రకాలకూ నిర్వచనంతో పాటు కొన్ని నియమాలూ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఐటీ చట్టంసవరణ ప్రకారం.. అవకాశం అంటే అదృష్టం ఆధారంగా ఉన్న అన్ని ఆటలను ప్రభుత్వం జూదంగా పరిగణిస్తుంది. ఇటువంటి అన్ని ఆటలను ప్రభుత్వం దశలవారీగా గుర్తించి క్లోజ్ చేస్తుంది.ఇప్పుడు ఇటువంటి ఆన్‌లైన్ గేమ్స్ ఆడవారికి ఎటువంటి పరిస్థితి ఉంటుంది? ఇప్పటివరకూ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌కు వినియోగదారు రూ.10 కమీషన్ చెల్లించాలి. ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా వినియోగదారు రూ.100 సంపాదిస్తే, అతనికి రూ.90 మిగులుతుంది. కొత్త రూల్స్ ప్రకారం.. ఈ మొత్తంపై 28% జీఎస్టీ అంటే రూ.25.2 పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

# క్రీడలు

## భారత ప్లేయర్లకు మాత్రమే సొంతమైన 'ప్రపంచ కప్' రికార్డులు.. లిస్టులో కోహ్లీ, రోహిత్ కూడా..



భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్ కప్ ప్రారంభోత్సవానికి ఇంకా వారం రోజులే ఉంది. అక్టోబర్ 5 నుంచి నవంబర్ 19 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో టైటిల్ ఫేవరేట్ జట్టుగా భారత్ అక్టోబర్ 8న బరిలోకి దిగుతుంది. అయితే మీకు తెలుసా..? వరల్డ్ కప్‌లో భారత్ ప్లేయర్లకు మాత్రమే సొంతమైన రికార్డులు కూడా కొన్ని ఉన్నాయి. ఇంకా ఆ రికార్డులను కలిగిన ప్లేయర్లలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా ఉన్నారు. ఇంతకీ మన ప్లేయర్లకు మాత్రమే సొంతమైన ఆ రికార్డులు ఏమిటో ఇప్పుడు చూద్దాం..కపిల్ దేవ్: అతి పిన్న వయసులోనే వరల్డ్ కప్ గెలిచిన కెప్టెన్ కపిల్ దేవ్. భారత్ 1983 వరల్డ్ కప్ టైటిల్ గెలిచినప్పుడు కపిల్ వయసు 24 ఏళ్ల 170 రోజులు మాత్రమే. విశేషం ఏమిటంటే.. ప్రస్తుతం జరిగే వరల్డ్ కప్ ఎడిషన్‌లో కూడా కపిల్ రికార్డ్‌ను ఎవరూ బ్రేక్ చేయలేరు. ఎందుకంటే.. ఇప్పటి మెగా టోర్నీలోని 10 జట్ల కెప్టెన్లు అందరూ కనీసం 27 సంవత్సరాలు దాటినవారే.కపిల్ దేవ్: అతి పిన్న వయసులోనే వరల్డ్ కప్ గెలిచిన కెప్టెన్ కపిల్ దేవ్. భారత్ 1983 వరల్డ్ కప్ టైటిల్ గెలిచినప్పుడు కపిల్ వయసు 24 ఏళ్ల 170 రోజులు మాత్రమే. విశేషం ఏమిటంటే.. ప్రస్తుతం జరిగే వరల్డ్ కప్ ఎడిషన్‌లో కూడా కపిల్ రికార్డ్‌ను ఎవరూ బ్రేక్ చేయలేరు.

ఎందుకంటే.. ఇప్పటి మెగా టోర్నీలోని 10 జట్ల కెప్టెన్లు అందరూ కనీసం 27 సంవత్సరాలు దాటినవారే.సచిన్ టెండూల్కర్: వన్డే వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులు గెలిచిన ఆటగాడిగా సచిన్ రికార్డ్ సృష్టించాడు. 9 సార్లు ఈ అవార్డ్ అందుకున్న సచిన్ పేరిట మరో రికార్డ్ కూడా ఉంది.

ఒకే ఎడిషన్ వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కూడా సచినే. 2003 వన్డే వరల్డ్ కప్ టోర్నీలో సచిన్ 673 పరుగులు చేశాడు. సచిన్ టెండూల్కర్: వన్డే వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులు గెలిచిన ఆటగాడిగా సచిన్ రికార్డ్ సృష్టించాడు. 9 సార్లు ఈ అవార్డ్ అందుకున్న సచిన్ పేరిట మరో రికార్డ్ కూడా ఉంది. ఒకే ఎడిషన్ వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కూడా సచినే. 2003 వన్డే వరల్డ్ కప్ టోర్నీలో సచిన్ 673 పరుగులు చేశాడు.

## భారత్ ప్రపంచ కప్ గెలిస్తే, ఆ ఇద్దరూ చరిత్ర సృష్టించినట్లే.. సచిన్ వంటి దిగ్గజానికి కూడా చోటు దక్కని లిస్టులో స్థానం..



వన్డే వరల్డ్ కప్ ప్రారంభానికి వారం రోజులే మిగిలి ఉన్నాయి. భారత్ వేదికగా అక్టోబర్ 5 నుంచి నవంబర్ 19 వరకు జరిగే ఈ టోర్నీలో టైటిల్ ఫేవరెట్‌గా టీమిండియా బరిలోకి దిగబోతోంది. అయితే అనూహ్యరీతిలో జట్టులోకి వచ్చిన రవిచంద్రన్ అశ్విన్.. భారత్‌కి ట్రోఫీ అందించడంతో పాటు విరాట్ కోహ్లీతో కలిసి ఓ అరుదైన రికార్డ్ సృష్టించే యోచనలో ఉన్నాడు. అవును, ఈ సారి భారత్ టైటిల్ గెలిస్తే.. అశ్విన్, కోహ్లీ కోసమే ఓ ప్రత్యేక లిస్టు ఏర్పాటవుతుంది.భారత్ వేదికగా వన్డే వరల్డ్ కప్ నుంచి ప్రారంభం కానుంది. ఇక సొంతగడ్డపై జరిగిన 2 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన భారత్.. ఈ సారి కూడా కప్ గెలుచుకునేందుకు పూర్తిగా సిద్ధమైంది.

వన్డే వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఇక సొంతగడ్డపై జరిగిన 2011 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన భారత్.. ఈ సారి కూడా కప్ గెలుచుకునేందుకు పూర్తిగా సిద్ధమైంది.2011 వరల్డ్ కప్ ట్రోఫీని గెలుచుకున్న భారత్.. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ 2023 మినహా మరే ఇతర ఐసీసీ టోర్నీలో విజేతగా నిలవలేదు. అయితే ఈ సారి ఎలా అయినా కప్ కొట్టాల్సిందే అంటూ టోర్నీలోకి ప్రవేశించబోతోంది రోహిత్ సేన. 2011 వరల్డ్ కప్ ట్రోఫీని గెలుచుకున్న భారత్.. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ 2023 మినహా మరే ఇతర ఐసీసీ టోర్నీలో విజేతగా నిలవలేదు. అయితే ఈ సారి ఎలా అయినా కప్ కొట్టాల్సిందే అంటూ టోర్నీలోకి ప్రవేశించబోతోంది రోహిత్ సేన.రోహిత్ సేన కోరుకున్నట్లుగానే కప్ గెలిస్తే.. భారత జట్టులోని విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ ఓ అరుదైన రికార్డ్‌ను, లిస్టును సృష్టిస్తారు. రోహిత్ సేన కోరుకున్నట్లుగానే కప్ గెలిస్తే.. భారత జట్టులోని విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ ఓ అరుదైన రికార్డ్‌ను, లిస్టును సృష్టిస్తారు.

ఇప్పటి వరకు భారత్ రెండు వరల్డ్ కప్‌లు (1983, 2011) గెలిచినా.. ఆ 2 విన్నింగ్ టీమ్స్‌లో ఉమ్మడి ప్లేయర్లు లేరు. అంటే 1983 వరల్డ్ కప్ విన్నింగ్స్ టీమ్ సభ్యులు, 2011 వరల్డ్ కప్ విన్నింగ్స్ టీమ్ సభ్యులు పూర్తిగా వేరు.

ఇప్పటి వరకు భారత్ రెండు వరల్డ్ కప్‌లు (1983, 2011) గెలిచినా.. ఆ 2 విన్నింగ్ టీమ్స్‌లో ఉమ్మడి ప్లేయర్లు లేరు. అంటే 1983 వరల్డ్ కప్ విన్నింగ్స్ టీమ్ సభ్యులు, 2011 వరల్డ్ కప్ విన్నింగ్స్ టీమ్ సభ్యులు పూర్తిగా వేరు.

కానీ 2011 ప్రపంచ కప్ విన్నింగ్ టీమ్‌లో సభ్యులైన కోహ్లీ, అశ్విన్ ఈ సారి కూడా దేశానికి కప్ అందిస్తే.. భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువ వరల్డ్ కప్‌లు గెలిచిన ఆటగాళ్లుగా చరిత్రలో నిలుస్తారు.

ఇంకా భారత్ కోసం ఒకటి కంటే ఎక్కువ వరల్డ్ కప్‌లు గెలిచిన ఆటగాళ్లుగా ఓ ప్రత్యేకమైన లిస్టు కూడా ఏర్పటవుతుంది.

కానీ 2011 ప్రపంచ కప్ విన్నింగ్ టీమ్‌లో సభ్యులైన కోహ్లీ, అశ్విన్ ఈ సారి కూడా దేశానికి కప్ అందిస్తే.. భారత్ తరఫున ఒకటి కంటే ఎక్కువ వరల్డ్ కప్‌లు గెలిచిన ఆటగాళ్లుగా చరిత్రలో నిలుస్తారు.

ఇంకా భారత్ కోసం ఒకటి కంటే ఎక్కువ వరల్డ్ కప్‌లు గెలిచిన ఆటగాళ్లుగా ఓ ప్రత్యేకమైన లిస్టు కూడా ఏర్పటవుతుంది.2023 వరల్డ్ కప్ కోసం భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, రవిచంద్రన్ అశ్విన్, ఇషాన్ మహ్మద్ కిషన్, సూర్యకుమార్ యాదవ్.2023 వరల్డ్ కప్ కోసం భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, రవిచంద్రన్ అశ్విన్, ఇషాన్ మహ్మద్ కిషన్, సూర్యకుమార్ యాదవ్.

సత్యమేవ జయతే



# పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించిన శ్రీవిద్య






'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నా

'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నారు చందమామ కథలను కార్టూన్ నెట్‌వర్క్‌లు మింగేశాయి. బాలమిత్ర పుస్తకాలకు హోమ్‌వర్క్‌లు శత్రువుగా మారాయి. దీంతో పిల్లల కథలు కనుమరుగు అయిపోయాయి. మొత్తంగా బాల సాహిత్యం అటకెక్కింది. ఆ కమ్మని జ్ఞాపకాలకు ' పేరుతో మళ్లీ ప్రాణం పోస్తున్నారు శ్రీవిద్య. ఈమె రూపొందించిన తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాలు పిల్లలను నవ్విస్తాయి. ఏడ్పిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న పుస్తకాలకు ఎపిక్ బుక్స్ పూర్తిగా భిన్నమనీ, ఫోన్ అలవాటు నుంచి పిల్లల దృష్టిని మళ్లించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని శ్రీవిద్య గర్వంగా చెబుతున్నారు.

విదేశాల నుంచి తిరిగొచ్చి..

ముళ్లపూడి శ్రీవిద్య స్వస్థలం భద్రాచలం. చాలా సంవత్సరాల క్రితమే వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. పెండ్లి తర్వాత భర్త వాసుతో అమెరికా వెళ్లారు. ఎనిమిదేండ్లు అక్కడే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం గచ్చిబౌలిలో ఉంటున్నారు. తన పిల్లలకు మంచిమంచి కథలు చెబుదామని పుస్తకాల కోసం ఎన్నోచోట్ల వెతికారు శ్రీవిద్య. కానీ, ఎక్కడా నాణ్యమైన బాల సాహిత్యం దొరకలేదు. దీంతో, చాలా నిరాశగా అనిపించింది. పిల్లల కోసం తానే మంచి కథల పుస్తకాలను అందుబాటులోకి తెస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అక్కడితో ఆగిపోకుండా.. 'హనుమంతునితో సాహసయాత్ర-ఒక దీపావళి కథ' పేరుతో తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాన్ని తెచ్చారు. పుస్తకాన్ని ఆర్డర్ చేసిన చిన్నారినే ముఖ్యపాత్రగా తీసుకుని కథ నడిపిస్తారు. దీంతో హనుమంతునితో సాహసయాత్ర చేసినట్టు, రాముడికి యుద్ధంలో సహాయపడినట్టు, రావణుడి మీద గెలిచినట్టు.. కలల లోకంలో విహరించిన అనుభూతిని కలిగిస్తారు. దీంతో పిల్లలు ఆనందపడిపోతారు. మళ్లీ మళ్లీ చదువుతారు. నేస్తాలతోనూ చదివిస్తారు. అలా పుస్తకాలతో స్నేహం ఏర్పడుతుంది. అదే అనుబంధంగా మారుతుంది.

ఆకర్షించే రంగుల్లో

పిల్లల కోసం కథలు రాయడం ఒక ఎత్తయితే, ఆ కథలకు బొమ్మలు గీయడం మరో ఎత్తు. అందులోనూ ఆ బొమ్మలు చిన్నారులను ఆకర్షించేలా రకరకాల రంగుల్లో ఉండాలి. పెద్దగా కనిపించాలి. భాష విషయానికొస్తే.. ప్రాస అదనపు ఆకర్షణ అవుతుంది. 'మా ఇద్దరు పాపలకు కథలు చెప్పేటప్పుడు ఎలా చెబితే బాగా అర్థమవుతుంది? భాష ఎలా ఉండాలి? అనే కోణంలో చాలా అధ్యయనం చేశాను' అంటారు శ్రీవిద్య. చాలా కథలకు శ్రీవిద్య భర్త వాసు కథా కథనాలను అందించారు. బొమ్మలు వేసే బాధ్యత మాత్రం ఆమే తీసుకున్నారు. పిల్లల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని.. అందుకు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా బొమ్మలు గీయడానికి చాలా శ్రమపడాల్సి వచ్చిందంటారు శ్రీవిద్య. తాను బీటెక్ చదివి ఉండటం, అందులోనూ సాఫ్ట్‌వేర్ రంగం గురించి తెలిసి ఉండటం వల్ల.. ఆ సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌లో బొమ్మలు గీసేందుకు దోహదపడిందని వివరిస్తారామె.

విదేశాల నుంచీ ఆర్డర్లు..

పిల్లలతోపాటు వారి తల్లిదండ్రుల నుంచీ ఎపిక్ బుక్స్ తొలి ప్రచురణ పట్ల సానుకూల స్పందన వచ్చింది. దీంతో మరో ఐదు పుస్తకాలను అందుబాటులోకి తెచ్చారు శ్రీవిద్య. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలతోపాటు దీపావళి, సంక్రాంతి పండుగల విశేషాలతో పుస్తకాలను ముస్తాబు చేశారు. ఈ రచనలను ప్రవాసులు మరింత ఇష్టపడుతున్నారు. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాల నుంచి ఆర్డర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఆర్డర్ అందిన వారం రోజుల్లోనే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అల్లు అర్జున్, సోనూసూద్, స్వప్నాదత్ కోరికోరి ఎపిక్ బుక్స్ తెప్పించుకున్నారని ఆనందంగా చెప్పారు శ్రీవిద్య. త్వరలోనే హిందీ, బెంగాలీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ వీటిని అందుబాటులోకి తేవాలన్నది ఆమె ఆలోచన.

# పెద్ద అందగత్తెలకు..







ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి... అన్నది నేటి యూత్ మాట.

పెద్ద అందగత్తెలకు..

ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి అన్నది నేటి యూత్ మాట. నగల్లోనూ అదే దారి. ఓవర్‌సైజ్డ్ లాకెట్ ఇప్పుడు ఆభరణాల అడ్డాలో కొత్తకొమ్మ. నగ ఏదైనా లాకెట్ మరీ పెద్దగా ఉండటమే వీటి ప్రత్యేకత.

అతివ అలంకారంలో అగ్రతాంబూలం ఆభరణాలదే. అందుకే అందులో ఎన్నో రకాలు, ఎన్నెన్నో డిజైన్లు. కాసులపేరు నుంచి కాలిమెట్టెల దాకా, వడ్డాణం నుంచి వేలి ఉంగరం దాకా ఎప్పటికప్పుడు కొత్తకొత్తగా ముస్తాబవుతుంటాయి. కాబట్టి డిజైనర్లు ఏ కొత్త ప్రయోగాన్నయినా ముందుగా నగలపైనే చేస్తారు. అందులోనూ మరీ ముఖ్యంగా కలకంఠి కంఠాన్ని అలంకరించే కంఠాభరణాలలో లెక్కకు మిక్కిలి వైవిధ్యాలు సృష్టిస్తుంటారు. సన్నటి గొలుసు నుంచి రాణీ హారాల దాకా ఎన్నెన్నో చిత్రాలు చెక్కుతుంటారు. ఇక, ఇప్పుడు ఇందులోనే భారీ లాకెట్లను ప్రయోగానికి ఎన్నుకున్నారు. గగనతలాన రాకెట్లలాగే ఇది కూడా మార్కెట్‌లో రివ్వున ఎగసింది. అతివ మదిలో మెరిసింది. ఇంకేం, సాదా బంగారు నగల నుంచి రాళ్ల గొలుసుల దాకా అన్నిటా ఓవర్ సైజ్డ్ లాకెట్లు కళ్లనిండుగా కనిపిస్తున్నాయి. చూడగానే కొంత ప్రత్యేకంగా, మరింత చిత్రంగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా టెంపుల్ జువెలరీలో ఇవి ఎక్కువగా తయారవుతున్నాయి. ఏ వేడుకలోనో వీటిని చూసిన దగ్గరివారు, కాస్త ఓవర్ అయిందేమో% అని అన్నా, ఉయ్ వాంట్ దట్ అతి%ౌ% అనేస్తున్నారు అతివలు.

# ఒకే ఒక..ఆశ





'ఎత్తు పల్లాల మధ్య సాగిపోయే జీవిత ప్రయాణంలో పైకి రావడం గొప్ప కాదు. కానీ.. బతుకు శాపగ్రస్తమై, సమాజం నుంచి వివక్ష ఎదురైన పరిస్థితుల్లోనూ పట్టుదలతో ఉన్నత స్థితికి చేరుకోవడం గొప్ప. ట్రాన్స్‌జెండర్ ఆషాడం ఆశ జీవితమే ఇందుకు ఉదాహరణ. ఒకప్పుడు యాచన చేస్తూ బతికిన తను సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని తీర్మానించుకున్నారు. ఆ సంకల్పానికి తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఆ మార్పు యాత్ర ఆశ మాటల్లోనే..

%కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ మా సొంతూరు. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కు ట్రాన్స్ జెండర్స్‌కూ వర్తిస్తుంది. కానీ, చాలామందికి మేమంటే చులకన. ఇలాంటి పరిస్థితే నాకూ ఎదురైంది. అమ్మానాన్నలకు మేం నలుగురం. నేను ట్రాన్స్‌జెండర్ అని తెలిశాక బంధువులు చిన్నచూపు చూడటం మొదలుపెట్టారు. అమ్మ, నాన్న, అక్క, సోదరులు మాత్రం నాతో మామూలుగానే ఉండేవారు. నావల్ల ఎవరికీ ఇబ్బంది కావొద్దనే ఇంటికి దూరంగా బతుకుతున్నా. ముంబై, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కొంతకాలం భిక్షాటన చేశాను. ఆ అడుక్కున్న డబ్బులోంచే కొందరికి వాటా ఇవ్వాల్సి వచ్చేది. పోలీసులతోనూ ఇబ్బందులు ఎదురయ్యేవి. డిగ్రీ చదివిన నేను ఇంత దుర్భర జీవితం గడపాలా? అనే ప్రశ్న నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేది. దీంతో ఓ బలమైన నిర్ణయానికొచ్చాను. గౌరవప్రదంగా జీవించాలని నిర్ణయించుకున్నాను.

గ్రాఫిక్ డిజైనింగ్ నేర్చుకున్నా..

గ్రాఫిక్ డిజైనింగ్‌లో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఎవరో చెప్పారు. కానీ, మిగతావాళ్ల మధ్య నేను ఇమడగలనా? అనే భయం వెంటాడేది. అయినా, మొండి పట్టుదలతో కరీంనగర్‌లోని ఆరెంజ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు రవీందర్ సార్‌ను సంప్రదించాను. నా నిర్ణయాన్ని ఆయన ప్రోత్సహించారు. విజయవంతంగా కోర్సు పూర్తి చేశాను. ఇంట్లో నుంచే జాబ్ వర్క్ మొదలుపెట్టాను. ఫొటోగ్రఫీలోనూ ప్రావీణ్యం సాధించాను. ఆరునెలల క్రితం సొంతంగా ఫొటో స్టూడియో ఏర్పాటు చేసుకున్నాను. నా నేపథ్యం కారణంగా పెద్దగా ఆర్డర్స్ వచ్చేవి కావు. దీంతో ఆర్థికంగా ఇబ్బంది అయ్యింది. ప్రస్తుతం, 'ఇన్ఫో' అనే కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్‌లో ట్రెజరర్‌గా పనిచేస్తున్నాను. ఎల్జీబీటీ కమ్యూనిటీకి మా ఆర్గనైజేషన్ తరఫున సహకారం అందిస్తున్నా. గతంలో ఓ ఎన్జీవోలో పని చేశాను. కరోనాలో చాలామంది ట్రాన్స్‌జెండర్స్‌కు దగ్గరుండి మరీ వ్యాక్సిన్స్ ఇప్పించాను. గత ఏడాది జరిగిన ట్రాన్స్‌జెండర్స్ మేళాలో తెలంగాణ ప్రభుత్వం నన్ను 'ఉత్తమ ట్రాన్స్ జెండర్'గా ఎంపిక చేసింది.

కొత్త మలుపు..

ఓసారి మా 'ఇన్ఫో' సంస్థ కార్యక్రమానికి కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగా వచ్చారు. నేను డిజైన్ చేసిన బ్రోచర్ చూసి ఆశ్చర్యపోయారు. ఫొటో స్టూడియో నిర్వహణలో నా ఆర్థిక ఇబ్బందులను గ్రహించి.. సఖి సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. అక్కడి నుంచి మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్)కు వెళ్లాను. వాళ్లే నన్ను 'వీ హబ్'కు పరిచయం చేశారు. 'వీ హబ్' అధికారులు నాకు రాయితీ మీద రుణం ఇప్పించేందుకు ఎంతో శ్రమించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద రుణం మంజూరు చేయించడానికి.. రిజిస్ట్రేషన్, ట్రేడ్ లైసెన్స్, బ్యాంక్ అకౌంట్ వంటివన్నీ దగ్గరుండి చూసుకున్నారు.

సర్టిఫికెట్స్‌లో నా జెండర్ 'మేల్' అని ఉంటుంది. ఆధార్, గుర్తింపు కార్డుల్లో మాత్రం వేరుగా ఉండటంతో నా దరఖాస్తు తిరస్కరించారు. మళ్లీ గరిమా అగర్వాల్ మేడం చొరవ తీసుకుని.. బ్యాంక్ వారికి లేఖ రాశారు. ఇటీవలే రూ.5 లక్షల సబ్సిడీ రుణం మంజూరైంది.

ఫొటో స్టూడియోకు కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూర్చుకున్నా. తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి సమాజంలో సముచిత స్థానం కల్పించింది. చాలా సంతోషకరమైన విషయం ఇది. చివరగా ఒక్క మాట.. మన దేశంలో పురుషులతో సమానంగా మహిళలను గౌరవిస్తారు. కానీ.. మమ్మల్ని మాత్రం చిన్నచూపు చూస్తారు. ట్రాన్స్‌జెండర్లు అంటే భిక్షాటన, సెక్స్ వర్కర్స్ అనే భావన ఉంది. చేయూతనిస్తే గౌరవంగా బతికేందుకు మాలో చాలామంది సిద్ధంగా ఉన్నారు. ఈ దిశగా సమాజం చొరవ చూపాలి.

# డప్పు కళామతల్లులు!

ఈ అమ్మలు.. ఆదితాళం అంతరించిపోకుండా నడుంబిగించారు.అనాది వాయిద్య కళకు ప్రాణం పోసేందుకు గజ్జెకట్టి చిర్రె, చిటికెనతో బరిలోకి దూకారు. 'ఝుం తక్ నకనఖ్.. ఝుం తక్ నకనఖ్.., ధన్నాక్ మిన్నాక్.. ధన్నాక్ మిన్నాక్, తరిగిడ తరిగిడ.. తరిగిడితా' అంటూడప్పు వరుసలపై పట్టు సాధించారు. 'జజ్జనకరి జనారె..' శబ్దాలకు లయబద్ధంగా చిందులేస్తున్నారు. అది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక.. ఆ రోజు రాజ్‌భవన్ దేదీప్యమానంగా వెలుగుతున్నది. చుట్టూ వందలమంది.. వేదిక పక్కనే అతిథులు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలు. ఆ పక్కనే గరిడేపల్లి మండలానికి చెందిన మహిళా డప్పు బృందం. వ్యాఖ్యాతల నుంచి పిలుపు వచ్చిన వెంటనే.. వేదికమీదికి దూసుకెళ్లారు. వారు కొట్టే డప్పు దరువు.. గజ్జెకట్టి ఆడే చిందు, ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు చూసి కరతాళ ధ్వనులు మారుమోగుతున్నాయి. కాలిపాదాలు లయబద్ధంగా చప్పుడు చేస్తున్నాయి. ఆ ప్రశంసలకు ఆ కళామతల్లుల కండ్ల వెంట ఆనంద బాష్పాలు. కారణం.. 'మొగుళ్లను, పిల్లలను వదిలేసి ఈ డప్పులేంది? ఈ తిరుగుడేంది? ఆ గెంతుడేంది?', 'నువ్ కులంకాని కులంల జేరి, అట్ల డప్పు కొడుతుంటే మనోళ్లు మస్తు బాధవడుతుర్రు', 'చెక్క బజన్లు పోయినయ్.. కోలాటాలు పోయినయ్.. ఇప్పుడు డప్పుకొచ్చిందా యవ్వారం'.. ఇలాంటి ఎన్నో సూటిపోటి మాటలతో చిల్లులు పడిన గుండెలకు ఆ చప్పట్లు ఊరటనిచ్చాయి. ఆ రోజు సామాజిక మాధ్యమాలు, న్యూస్ చానెళ్ల ద్వారా ఆ కార్యక్రమాన్ని వీక్షించిన గరిడేపల్లి చుట్టుపక్కల గ్రామాల మగవారి నోళ్లు దెబ్బకు మూత పడ్డాయి. 'శెభాశ్ మనూరి పేరు నిలబెట్టారు.. డప్పు కళకు కొత్త ఊపిరులిచ్చారు' అంటూ గేలి చేసిన నోళ్లే పొగుడుతుంటే ఆ కళామతల్లులు సంబురంతో పొంగిపోయారు. అదో జీవితకాల జ్ఞాపకం.

వాద్యకళ సారథులుగా..

వీళ్లంతా పొలం పనులు చేసుకుంటూ.. రేల పాటలు పాడుకునే సాధారణ మహిళలు. ఒకప్పుడు గరిడేపల్లి మండలంలో డప్పు కళ ఓ వెలుగు వెలిగింది. పుట్టుక నుంచి చావు వరకు ఏది జరిగినా డప్పు దరువు వినిపించాల్సిందే. అలాంటిది తోలు డప్పులు అంతరించినయ్. డప్పులు కొట్టేవారే కరువయ్యారు. నాడు వందల సంఖ్యలో ఉన్న డప్పు కళాకారులు నేడు పదుల సంఖ్యలోకి వచ్చారు. పొలం పనుల సమయంలో అంతరించిపోతున్న ఈ కళ గురించి చర్చించేవాళ్లు.

సేద్యం పనులకు ముతాలు కట్టినవారే.. డప్పు కళను బతికించుకునేందుకు కూడా బృందాలుగా ఏర్పడే ఆలోచన చేశారు. ఉన్న ఊరి నుంచి పొరు గూరికి పొలం పనులకు వెళ్లినప్పుడు కూడా ఇదే చర్చ. ఆ చర్చల్లో భాగమైన పొరుగూరి స్త్రీలు కూడా డప్పు బృందాలుగా ఏర్పడాలని నిర్ణయించారు. డప్పు నేర్పే గురువుల కోసం వెతుకుతున్న క్రమంలో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీశ్ తారసపడ్డారు. అంతరించిపోతున్న కళను బతికించు కోవాలని తపిస్తున్న సతీశ్‌కు.. నిండైన ఉత్సాహంతో ఉన్న మహిళల నుంచి పిలుపురావడంతో ఉచితంగానే డప్పు కళ నేర్పేందుకు ఒప్పుకొన్నారు.

ఉదయం కూలి.. రాత్రి విద్య ఈ మహిళలంతా ఉదయం కూలిపనులకు వెళ్లి.. రాత్రిపూట డప్పు నేర్చుకునేవారు. పీటలు, చెక్కలపై మొదలైన ప్రస్థానం.. నేడు రాజ్‌భవన్, రవీంద్రభారతి వేదికలపై ప్రదర్శించే స్థాయికి చేరింది. తమ భర్తల సహకారంతో విద్య నేర్పే గురువుకు వంతులవారీగా భోజనం ఏర్పాట్లు చేసేవారు. చెమ టోడ్చిన కష్టం నుంచి మిగిలిన సొమ్మును గురుదక్షిణగా ఇచ్చేవారు. ఒక ఊరితో మొదలైన ఈ డప్పు కళ ప్రస్థానం.. క్రమంగా చుట్టుపక్కల గ్రామాలకూ పాకింది. కులాలకు అతీతంగా మహిళలు డప్పు కళను నేర్చుకునేందుకు ముందుకొచ్చారు. ఒక్కో గ్రామం నుంచి సుమారు 20 మంది వరకు మహిళలు డప్పు విద్యను నేర్చుకున్నారు. రాత్రి నేర్చుకున్న విద్యను.. వరుసలను ఉదయం పనుల్లో వల్లెవేసేవారు. క్యారేజీలపై దరువులు ప్రాక్టీస్ చేసేవారు.

8 గ్రామాల నుంచి..

డప్పు కళను ఇప్పటివరకు పురుషులే అభ్యసించారు. అయితే, అంతరించిపోతున్న కళను బతికించుకునేందుకు, దేశవ్యాప్తంగా ప్రచారం కల్పించేందుకు డప్పు గురువు సతీశ్ తొలి సారిగా పురుషులకు దీటుగా మహిళా డప్పు బృందాన్ని తయారుచేశారు. వీరిలో కోలాటాలు నేర్చుకునే మహిళలు సైతం, కుల మతాలకు అతీతంగా జతకలవడంతో అనతి కాలంలోనే గరిడేపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల నుంచి సుమారు 200 మంది మహిళా డప్పు వాయిద్యకారులు సిద్ధమయ్యారు. ప్రత్యేక బృందంగానూ ఏర్పడ్డారు.



హైదరాబాద్‌లోని ప్రముఖ డప్పు ఆర్టిస్టు అందె భాస్కర్ వీరికి ప్రోత్సాహం అందిస్తుండటంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ.. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రోత్సహిస్తున్నారు. ఆ గౌరవానికి, గుర్తింపునకు మురిసిపోయి.. స్వయంగా భర్తలే డబ్బులిచ్చి ప్రోగ్రాములకు పంపుతున్న సంఘటనలూ ఉన్నాయి. సమయానికి తిన్నా.. తినకపోయినా కళను బతికించాలనే ఆశయం నరనరాన కనిపిస్తున్నదా నారీమణులలో! ఆ తపనే డప్పు కళకు పట్టం కట్టేలా చేసింది.

సాంస్కృతిక సారథి ద్వారా గుర్తిస్తే మేలు

సమాచారానికి, సంబురానికి ప్రతీక డప్పు. దరువు చెవినపడితే.. కాళ్లు తాళం వేస్తాయి. అప్రయత్నంగా ఒళ్లు పరవశిస్తుంది. కొందరికి శిగమొస్తుంది. అంత గొప్పకళ మాకు అబ్బింది. కళను బతికించాలన్న మా పట్టుదలే అందుకు కారణం. మా కంఠంలో ఊపిరున్నంత వరకు డప్పు కళను బతికిస్తాం. మా పిల్లలకు కూడా నేర్పి, బాల దళాలను తయారుచేస్తున్నాం. అయితే, మాకు ప్రభుత్వం తరఫున మరింత ప్రోత్సాహం ఉంటే మంచిగుంటది. సాంస్కృతిక సారథి నుంచి కొలువులిప్పిస్తే ఎంతో మేలు జేసినోళ్లు అవుతరు. మా బిడ్డలకు కూడా ధోకా ఉండదు. సీఎం సారు దృష్టిపెడ్తరని ఆశ.

-అమరవరపు సంతోష, పరెడ్డిగూడెం గ్రామం, సూర్యాపేట జిల్లా